జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528


కృష్ణ సోమవారం 26 జనవరి 2026 సంపుటి : 01 సంచిక : 2 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం

- ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం
- పార్లమెంటు బడ్జెట్ సమావేశాలపై టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అత్యధిక నిధులు రాబట్టాలని ఎంపీలకు స్పష్టమైన ఆదేశం
- అమరావతికి రెండో విడత నిధులు, పోలవరం పూర్తికి సహకారం కోరాలని సూచన
- విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపు



**అమరావతి**

త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. - మిగతా3లో



## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి, దేశ ఐక్యతకు పునాది

- 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని
- నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వంటి అంశాలనూ రిపబ్లిక్ డే పరేడ్‌లో హైలైట్ కానున్నాయి.



## ఢిల్లీలో 77వ రిపబ్లిక్ డే పరేడ్‌కు సర్వం సిద్ధం

- పూర్ణ స్వరాజ్ నుంచి గణతంత్రం వరకు
- భారత్ మహాప్రస్థానం ఇదే!
- ముఖ్య అతిథులుగా విచ్చేయనున్న 10వేల మంది
- 2500 మంది కళా ప్రదర్శనలకు రంగం సిద్ధం- తొలిసారిగా బ్యాటిల్ అరే ఫార్మేషన్‌లో ఆర్మీ విన్యాసాలు



# జాతీయ జెండా మన ఎజెండా

- ఏపీ బీజేపీ ఛీఫ్ మాధవ్
- ప్రపంచ దేశాల అన్నింటిలో మన దేశంలోనే పురాతన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది
- మన దేశంలో రాజుల కాలంలో కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామాల్లో ఓటింగ్ జరిగింది
- దీని గురించి చాణిక్యుని అర్థ శాస్త్రంలో ప్రస్తావన ఉంది.

**విజయవాడ**

జాతీయ ఓటరు దినోత్సవం. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఎన్నికలు, ఓటు విలువను తెలియజేస్తూ.. అధికారులు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలానే ఏపీ బీజేపీ కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలు జరిగాయి. 'జాతీయ జెండా మన ఎజెండా' అంటూ తొలి ఓటరుకు ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ జాతీయ జెండాను అందించారు. - మిగతా3లో

## కుటుంబ బంధాలే దేశానికి పునాది

- మోదీని ఆకట్టుకున్న యూఏఈ 'ఇయర్ ఆఫ్ ద ఫ్యామిలీ' కాన్సెప్ట్
- యూఏఈ 'ఫ్యామిలీ ఇయర్' కార్యక్రమాన్ని ప్రశంసించిన ప్రధాని మోదీ
- ఇది భారత కుటుంబ వ్యవస్థతో సమానమని వ్యాఖ్య
- మన్ కీ బాత్‌లో గుజరాత్‌లోని చందంకి గ్రామ ప్రస్తావన
- గ్రామంలోని సామూహిక వంటగది వల్లే ఇళ్లలో వంట చేయరని వెల్లడి



# జగన్ భూ దోపిడీకి పాల్పడ్డారు

- గత వైసీపీ ప్రభుత్వం ఏపీలో విధ్వంసం మాత్రమే చేసింది
- జగన్ హయాంలో విశాఖలో భూములు దోచుకున్నారు
- అందుకే ప్రజలు జగన్‌ను భరించలేక ఇంటికి పంపించారు
- 2029 ఎన్నికల్లోనూ కూటమి అధికారంలోకి రావాలి..
- జగన్ అనేక ఇబ్బందులు పెట్టారు
- తాము చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నాం
- ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదు
- ఏపీ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి



**విశాఖపట్నం**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఏపీలో విధ్వంసం మాత్రమే చేసిందని ఆరోపణలు చేశారు. జగన్ హయాంలో విశాఖలో భూములు దోచుకున్నారని విమర్శించారు. అందుకే ప్రజలు జగన్‌ను భరించలేక ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ కార్యవర్గం ప్రమాణస్వీకారం ఆదివారం జరిగింది. విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిగా - మిగతా3లో



## 2026 పోల్స్ కేవలం ఎన్నికలు కాదు

- ప్రజాస్వామ్య యుద్ధం : టీవీకే విజయ్
- మహాబలిపురంలో టీవీకే విజయ్ పార్టీ మీటింగ్
- అధికార పార్టీపై కీలక వ్యాఖ్యలు చేసిన విజయ్



## 'ఓటర్ల దినోత్సవమే నాటకం

- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న ఈసీ'
- మమత తీవ్ర విమర్శలు
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్‌పై మమతా ఫైర్
- బీజేపీ తరఫున పనిచేస్తున్న ఈసీ అంటూ ఘాటు ఆరోపణలు
- ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం చేస్తున్నారన్న వ్యాఖ్యలు

### "గురు తేగ్ బహదూర్ సింగ్

# దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత

**సిక్కు తలపాగా ధరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**

- మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్‌తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన పవన్ కల్యాణ్
- గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ సమర్పణ
- పవన్ కల్యాణ్‌ను ఘనంగా సత్కరించిన గురుద్వారా కమిటీ
- గురు తేగ్ బహదూర్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి
- ఆయన త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తుందన్న పవన్ కల్యాణ్




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదివారం మహారాష్ట్రలోని ప్రఖ్యాత నాందేడ్ తఖ్త్ సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి ఆయన ఈ పర్యటనలో పాల్గొన్నారు. సిక్కుల పదో గురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరంలో ఇరువురు నేతలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, పవిత్ర చాదర్‌ను సమర్పించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ కల్యాణ్, మధ్యాహ్నం సచ్ ఖండ్ గురుద్వారాకు చేరుకున్నారు. గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా గురుద్వారా ప్రముఖులు పవన్ కల్యాణ్‌కు సంప్రదాయ సిక్కు తలపాగాను అలంకరించారు. అనంతరం - మిగతా3లో

# వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన డిమాండ్ ఇదేనా?

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది. అయితే ఇప్పటి నుంచే ఆసక్తికరమైన రాజకీయచర్చలు మొదలవుతున్నాయి. కూటమి వచ్చే ఎన్నికల్లో కొనసాగుతుందా? అటే 90 శాతం కొనసాగుతుందని అందరూ చెబుతున్న మాట. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈసారి మాత్రం బీజేపీ, జనసేనఒక్కటిగా మారి టీడీపీకి సీట్ల పొత్తుల విషయంలో కొంత ఒత్తిడి తెచ్చే అవకాశముందని అంటున్నారు. పవన్ కల్యాణ్, బీజేపీ ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పై సైలెంట్ వ్యవహరిస్తుండటాన్ని ఇందుకు ఉదహరిస్తున్నారు. ఈసారి నియోజకవర్గాల సంఖ్య పెరగడం ఖాయంగా కనిపిస్తుంది. అదే సమయంలో తమ వాటా సంఖ్య కూడా పెంచాలని బీజేపీ, జనసేన కోరే అవకాశాలు మెండుగా ఉన్నాయి.జగన్ చేసే విమర్శలకు బీజేపీ నేతల నుంచి పెద్దగా స్పందన రావడం లేదు.అలాగే జనసేన నేతలు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. జగన్ ప్రభుత్వంపై చేసే విమర్శలకు టీడీపీ నేతలే సమాధానమివ్వాల్సి వస్తుంది. మిత్ర పక్షాలు జగన్ చేసే విమర్శలకు ప్రతి విమర్శలు చేయడం లేదు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులుగా ఉన్న ఆ రెండు పార్టీలు తమ శాఖకు సంబంధించిన వాటిపై వచ్చిన విమర్శలకు మాత్రమే సమాధానమిస్తున్నారు తప్పించి అంతకు మించి టచ్ మి నాట్ గా వ్యవహరించడం కూడా ఈ చర్చకు దారి తీస్తుంది. 2024 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగానే, ఆయన అంకెలకు రెండు పార్టీల నేతలు ఓకే చెప్పారు.అందుకే 2024 ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సీట్ల పంపకంలో పెద్దగా విభేదాలు తలెత్తలేదు.




కానీ 2029 ఎన్నికలకు మాత్రం పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశాలున్నాయి. సహజంగా బీజేపీ,జనసేనల్లోనూ ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉంది. అలాగే అధికారంలో ఉన్నటీడీపీ నేతలకు, నియోజకవర్గాల్లో జనసేన, బీజేపీ నేతలకు మధ్య సరైన అవగాహన లేకపోగా అనేక అంశాల్లో విభేదాలు బయటపడుతున్నాయి. దాదాపు 175 నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. తాము కూటమిలో ఉన్నామని మర్చిపోయి తమకు టీడీపీ నేతలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని జనసేన, బీజేపీ నియోజకవర్గ స్థాయి నేతలు బాహాటంగానే చెబుతున్నారు. అందుకే ఆరెండు పార్టీలు నేతలకు న్యాయం చేయాలంటే కొన్ని సీట్లు ఎక్కువగానే తీసుకోవాల్సి ఉంటుంది. మరి చంద్రబాబు ఆ రెండు పార్టీలను ఎలా ఒప్పిస్తారన్నది చూడాలి.

# దావోస్ కు దూరంగా జనసేనాని

**కాకినాడ :** దావోస్ కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకోకపోవడాన్ని జనసేన క్యాడర్ తప్పుపడుతుంది. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దావోస్ పర్యటనలో రాజకీయాల్లో లేని మెగాస్టార్ చిరంజీవిని వెంట తీసుకెళ్లి ఆ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను పెంచాలని ప్రయత్నిస్తుంటే, ఇక్కడ మాత్రం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ ను దావోస్ కు వెంట తీసుకోకపోవడాన్ని ఖచ్చితంగా ఆయనను నిర్లక్ష్యం చేయడమేనని అంటున్నారు. పవన్ కల్యాణ్ కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులున్నారు. ఆయనను వెంట తీసుకెళితే ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందే తప్ప నష్టం ఏముంటుందని నెట్టింట కొందరు నేరుగా టీడీపీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ ను దావోస్ పర్యటనకు దూరం పెట్టడం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడమేనన్న అభిప్రాయం జనసేన క్యాడర్ లో వ్యక్తమవుతుంది. పవన్ కల్యాణ్ వల్ల కాస్తో కూస్తో లాభం చేకూరుతుందే తప్ప నష్టమయితే జరగదు. లోకేశ్, టీజీ భరత్ వంటి వారిని వెంట తీసుకెళ్లడంలో తప్పులేదు. కానీ అదే సమయంలో పవన్ కల్యాణ్ ను తీసుకెళ్లకపోవడం మాత్రం ఖచ్చితంగా నాయకత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయమేనన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. తెలంగాణలో మెగాస్టార్ చిరంజీవిని తన వెంట తీసుకెళ్లి ఆయనకు దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగస్వామ్యం కల్పించడంతో కొంత తెలంగాణ ఇమేజ్ పెరిగిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.కానీ తెలుగుదేశ పార్టీ నేతల వాదన మరొకలా ఉంది. పవన్ కల్యాణ్ వస్తానంటే ఎందుకు తీసుకెళ్లరని, ఆయన అనాసక్తి చూపడం వల్లనే చంద్రబాబు నాయుడు ఒత్తిడి చేయలేదని అన్నారు. పవన్ కల్యాణ్ కేవలం దావోస్ పర్యటన మాత్రమే కాదు .. గత ఏడాది నవంబరు నెలలో విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సుకు కూడా పవన్ కల్యాణ్ దూరంగా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారిద్దరి మధ్య సఖ్యత బాగానే ఉందని, కానీ పార్టీ నేతలు, కార్యకర్తలు లేనిపోని అపోహలకు తావివ్వవద్దని, ఏదైనా అనుమానలుంటే నేరుగా పవన్ కల్యాణ్ తో మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలుగుదేశం పార్టీ నేతలు



ఆఫ్ ది రికార్డులుగా చెబుతున్నారు. మొత్తం మీద దావోస్ పర్యటనకు పవన్ దూరంగా ఉండటంపై మాత్రం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

మరో వైపు గత ఏడాది దావోస్ లోజరిగిన పెట్టుబడుల సదస్సుకు సీఎం చంద్రబాబుతో పాటు నారా లోకేష్ వెళ్లారు. ఆ సమయంలో కూడా పవన్ కల్యాణ్ వెళ్లకపోవడం పై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా జనసేన కేడర్ నుంచి అసంతృప్తి బయటపడింది. ఇప్పుడు కూడా సోషల్ మీడియా వేదికగా అటువంటి అసంతృప్తి కనిపిస్తోంది. తెలంగాణలో మెగాస్టార్ చిరంజీవిని తమ వెంట తీసుకెళ్లి దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగస్వామ్యం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ ఇమేజ్ పెరిగింది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ ఏపీలో డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ కల్యాణ్ ను ప్రపంచ ఆర్థిక సదస్సుకు తీసుకెళ్లకపోవడం పై విమర్శలు వస్తున్నాయి.అయితే పవన్ విషయంలో చంద్రబాబు ఎప్పుడు జాగ్రత్తగానే ఉంటారు. డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ ను సంప్రదించి అన్నీ చేస్తుంటారని తెలుస్తోంది. ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు సంబంధించిన ఏ శాఖ కూడా పవన్ కల్యాణ్ పరిధిలో లేదు. ఆయన అంత గ్రామీణ నేపథ్యం, అటవీ శాఖ వంటి వాటిని చూస్తున్నారు. ఆది నుంచి విదేశీ పర్యటనల విషయంలో పవన్ జోక్యం చేసుకోవడం లేదు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో కూడా పవన్ పాత్ర అంతంత మాత్రమే. గత ఏడాది తెలంగాణ సీఎం వెంట ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెళ్లారు. అప్పట్లో కూడా ఏపీ డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ కల్యాణ్ ను ఎందుకు తీసుకువెళ్లలేదు అనేది ప్రశ్న వచ్చింది. కానీ అప్పట్లోనే పవన్ కల్యాణ్ పరోక్ష సంకేతాలు ఇచ్చారు. ఎటువంటి అసంతృప్తి వ్యక్తం చేయలేదు. ఇప్పుడు కూడా పవన్ కల్యాణ్ ను సంప్రదించి ఉంటారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రశ్న మీది.. గొంతు నాది

**ఏలూరు :** టీడీపీకి చెందిన ఓ యువ ఎంపీ ప్రజల సమస్యలను నేరుగా పార్లమెంట్ వేదిక వరకు తీసుకెళ్లాలనే కొత్త ఆలోచనతో ముందుకు వచ్చారు. సాధారణంగా ప్రజా ప్రతినిధులు సమావేశాలు, వినతులు, దరఖాస్తుల ద్వారానే సమస్యలు తెలుసుకుంటారు. కానీ ఈ ఎంపీ మాత్రం ప్రజలే స్వయంగా తమ సమస్యలను చెప్పేలా ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల మాటే ప్రశ్నగా, తన గొంతే వేదికగా మారాలన్న ఉద్దేశంతో 'ప్రశ్న మీది ? గొంతు నాది' అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వారు ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ యాదవ్ . తొలిసారి ఎంపీగా ఎన్నికైనప్పటికీ, తక్కువ సమయంలోనే నియోజకవర్గ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ, అందరినీ కలుపుకుని వెళ్లే నాయకుడిగా, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతినిధిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, పార్లమెంట్ సమావేశాల్లో కూడా ఏలూరు నియోజకవర్గానికి సంబంధించిన అంశాలను తరచూ ప్రస్తావిస్తూ వస్తున్నారు.ఇప్పటి వరకు ఉన్న విధానాలకు భిన్నంగా,



మరింత ప్రభావవంతంగా సమస్యల పరిష్కారం జరగాలన్న ఆలోచనతో ఈ కొత్త ప్రయత్నానికి ఆయన నాంది పలికారు. 'ప్రశ్న మీది ? గొంతు నాది' కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను నేరుగా వాట్సాప్ ద్వారా పంపే అవకాశం కల్పించారు. ఇక్కడ ముఖ్యంగా వ్యక్తిగత సమస్యలు కాకుండా, గ్రామం, కాలనీ, పట్టణం లేదా నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను మాత్రమే పంపాలని సూచించారు. సమస్యతో పాటు దానికి తాము భావించే పరిష్కార సూచనలను కూడా ప్రజలు తెలియజేయవచ్చు.ఏలూరు పార్లమెంట్ పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు కూడా ఈ కార్యక్రమం ద్వారా ఎంపీ దృష్టికి తీసుకురావచ్చు. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, విద్య, వైద్యం, ఉపాధి వంటి అనేక అంశాలపై ప్రజల నుంచి వచ్చే సమాచారం ఆధారంగా, వాటిని పార్లమెంట్‌లో ప్రశ్నల రూపంలో లేవనెత్తి, కేంద్ర ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇలా ప్రజలే ముందుకు వచ్చి సమస్యలను తెలియజేస్తే, వాటికి పరిష్కార మార్గాలు వెతకడం మరింత సులభమవుతుందని ఆయన భావిస్తున్నారు.రాష్ట్రంలోనే తొలిసారి ఈ తరహా ప్రజా భాగస్వామ్య కార్యక్రమం ప్రారంభం కావడం విశేషంగా మారింది. ఈ ప్రయత్నం విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని పుట్టా మహేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను భయపడకుండా, స్పష్టంగా పంపాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రజలు 96181 94377, 98855 19299 అనే వాట్సాప్ నంబర్లకు తమ సమస్యలను పంపవచ్చని ఆయన తెలిపారు. ప్రజల ప్రశ్నలకు తన గొంతు జోడించి, పార్లమెంట్ వేదికగా పరిష్కారం సాధించడమే తన లక్ష్యమని ఎంపీ స్పష్టం చేశారు.

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

## "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత

-మొదటిపేజీ తరువాయి

ఆయన ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో కలిసి ప్రధాన మందిరంలోకి ప్రవేశించారు. గురు గోవింద్ సింగ్ సమాధి వద్ద ప్రార్థనలు చేసి, చాదర్ సమర్పించారు. గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రంతో పవన్ కల్యాణ్, ఫడ్నవిస్‌లను ఆశీర్వదించారు. దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను వారు ప్రారంభించారు. అంతకుముందు, తొలిసారి గురుద్వారాకు విచ్చేసిన పవన్ కల్యాణ్‌ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికతో పాటు, సిక్కులు పవిత్రంగా భావించే కిర్పాన్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ... "గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిప్రదాత. ఆయన చేసిన త్యాగం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అలాంటి మహనీయుడి షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను" అని తెలిపారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారా పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

## జాతీయ జెండా మన ఎజెండా

-మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆయన మాట్లాడుతూ..' ప్రపంచ దేశాల అన్నింటిలో మన దేశంలోనే పురాతన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. మన దేశంలో రాజుల కాలంలో కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో గ్రామాల్లో ఓటింగ్ జరిగింది. దీని గురించి చాణిక్యుని అర్థ శాస్త్రంలో ప్రస్తావన ఉంది. అలానే అమెరికా కన్నా భారతదేశంలోనే ఓల్డ్ డమోక్రసీ ఉంది. మన దేశంలో మూడు రకాల ఎన్నికలలో ఓటు వేస్తాం. 196 దేశాలకు 50 దేశాల్లో కూడా మూడు రకాల ఎన్నికలు జరుగుతున్నాయి. ఇంగ్లాండ్ లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మరోవైపు చైనాలో ఎన్నికలే లేవు. మన యువత ప్రజాస్వామ్యం రక్షించేందుకు పోరాటం చేయాలని పిలుపునిస్తున్నాము. ప్రజాస్వామ్య వ్యవస్థలో నేటి తరం అంతా ఓటు విలువ, వారి హక్కులు తెలుసుకోవాలి. ఓటు ప్రాథమిక హక్కు, ఓటు వేసిన వారికే సంక్షేమ పథకాలను అందించాలి. బీఆర్ అంబేద్కర్ విజ్ఞాన వంతుడు.. అందువల్ల రాజ్యాంగం సమగ్ర రచన జరిగింది. ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఓటు నమోదు జరుగుతుంది , ఆధార్ కార్డు, ఫొటో ఇస్తే ఓటు నమోదు చేస్తారు' అని ఆయన తెలిపారు.

## జగన్ భూ దోపిడీకి పాల్పడ్డారు

-మొదటిపేజీ తరువాయి

చోడే వెంకట పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శిగా లోడగల కృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు. కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు.

**2029 ఎన్నికల్లోనూ కూటమి అధికారంలోకి రావాలి..**

ఏపీలో ఇదే అభివృద్ధి కొనసాగలంటే 2029 ఎన్నికల్లోనూ కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చెప్పుకొచ్చారు. జగన్ కంటే పెద్ద చోర్ ఎవ్వరు లేరని విమర్శించారు. తండ్రిని అడ్డం పెట్టుకుని దోచుకున్నారని ఆరోపించారు. చెల్లి అస్తిని కొట్టేయలని చూశారని దెప్పిపొడిచారు. కుటుంబ సభ్యులకు న్యాయం చేయలేని వ్యక్తి జగన్ అని మంత్రి విమర్శించారు. గతంలో చంద్రబాబు విశాఖకు వస్తే ఎయిర్ పోర్టులోనే అడ్డుకొని ఇబ్బందులు పెట్టరని గుర్తు చేశారు. గతంలో విశాఖకు వస్తే పవన్ కల్యాణ్‌ను కూడా హోటల్ గదికే పరిమితం చేశారంటూ మంత్రి డోలా మండిపడ్డారు. తాము అలా కాదని.. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నామని... ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

**జగన్ అనేక ఇబ్బందులు పెట్టారు..**

యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సమయంలోనూ జగన్ అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి దుయ్యబట్టారు. తాము చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నామని.. ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం టీడీపీకి కంచుకోట అని వ్యాఖ్యానించారు. 2019లో విశాఖపట్నం ప్రజలు నాలుగు ఎమ్మెల్యే స్థానాలు టీడీపీకి ఇచ్చారని తెలిపారు. గడిచిన ఎన్నికల్లో కూటమికి పూర్తి మెజారిటీ ఇచ్చారని వెల్లడించారు. విశాఖ అంటే సీఎం చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానమని చెప్పుకొచ్చారు. విశాఖ గ్లోబల్ సిటీగా ఎదుగుతుందని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

## సంక్లిష్ట పరిస్థితిలో వైకాపా

**విజయవాడ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో సంక్లిష్ట పరిస్థితి ఎదుర్కోక తప్పదు. మరో వారం రోజుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. అనేక బిల్లులు ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధపడుతోంది. అయితే బిల్లుల విషయంలో బిజెపి పట్ల ఎప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుకూలంగానే ఉంటుంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించే అమరావతి అంశంపై పార్లమెంట్లో చర్చ జరగనుంది. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా ముందుకెళ్తుంది అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. లోక్సభ తో పాటు రాజ్యసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 మంది సభ్యుల బలం ఉంది. ఆ పార్టీ స్టాండ్ చెప్పాల్సి ఉంటుంది.అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిధుల సమీకరణ జరిగింది. కేంద్ర ప్రభుత్వం సైతం 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకుతోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు నుంచి నిధులు సర్దుబాటు చేసింది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని రైతులు కోరుతూ వచ్చారు. ఏపీ ప్రభుత్వం సైతం ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి చేస్తోంది. అయితే రాజధానిల విషయంలో నోటిఫై చేయాల్సిన అవసరం లేదని కేంద్రం చెబుతున్నా.. ఏపీలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా.. పరిగణలోకి తీసుకోవాలని కూటమి ప్రభుత్వం కోరింది. అందుకే ఇప్పుడు అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును పార్లమెంటులో పెడతారని తెలుస్తోంది. అయితే దీనిపై వైసీపీ స్టాండ్ ఏంటనేది తేటతెల్లం కానుంది.అమరావతి పై ఆది నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డి వ్యతిరేక భావనతోనే ఉన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అని వ్యాఖ్యానించేవారు. అసలు రాజ్యాంగం లో రాజధాని అనే పదమే లేదని తేల్చేశారు. ఐదేళ్లపాటు అమరావతిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. మూడు రాజధానులు అంటూ హడావిడి చేశారు. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి పునర్నిర్మాణం ప్రారంభమైంది. ఇప్పుడు కూడా అదే వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. నది చెంతనే కట్టారని.. ముంపు ప్రాంతంలో అమరావతి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసేవారు. అయితే ఇప్పుడు పార్లమెంటులోనే నేరుగా వైసీపీ అభిప్రాయం చెప్పాల్సి ఉంటుంది అమరావతిపై. ఇప్పటికే వైసీపీకి వ్యతిరేకంగా అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తోంది టిడిపి కూటమి. తప్పకుండా ఈ విషయంలో ఏదో ఒకటి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంది. మరి ఎలా స్పందిస్తుందో చూడాలి.

# దువ్వూరులో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**దువ్వూరు,జనవరి25(ప్రజా జ్యోతి ) :** 'జాతీయ ఓటర్ల దినోత్సవం-2026' పురస్కరించుకుని దువ్వూరు మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆరవణంలో ఆదివారం తహసీల్దార్ సంజీవ రెడ్డి తమ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2026 సంవత్సరానికి గాను "మన ఓటర్లను భాగస్వామ్యం చేయడం, చేరిక మరియు అవగాహన కల్పించడం" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ,యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు విలువను గుర్తించాలని సూచించారు. అలాగే మండల వ్యాప్తంగా వివిధ పోలింగ్ బూత్ లల్లో బిఎల్ఓ లు ఓటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు జోహారుద్దీన్,మునిస్వామి,హరి మరియు బిఎల్ఓ లు, విఆర్ఎ లు పాల్గొన్నారు.

# సీనియర్ ఓటర్లను సత్కరించిన ఆర్డీవో బి.పావని



**ఆత్మకూరు జనవరి 25,ప్రజా జ్యోతి:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఓటర్లను ఆత్మకూరు ఆర్డీవో బి.పావని సన్మానించారు. ఇటీవల నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన తమ శాఖ ఉద్యోగులకు ఆత్మకూరు తహసీల్దార్ తో కలిసి ఆర్డిఓ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఓటు యొక్క విలువను తెలుసుకొని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేయాలని ఓటు వయసు ఉన్న వారిని ఓటర్లుగా చేర్చాలని తమ సిబ్బంది సూచించారు.

# వేలేరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు




**వేలేరుపాడు: 25 జనవరివేలేరుపాడు: ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** భారత ఎన్నికల సంఘం మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు 25-01-2026 తేదీన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ర్యాలి కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం సమావేశం ఏర్పాటు చేసి ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి డిప్యూటీ తహసీల్దార్ యన్. సురేంద్ర, , వేలేరుపాడు వారు వివరించడం జరిగింది. ఈ సమావేశంనందు రేపాకగొమ్ము గ్రామ పంచాయతి సర్పంచ్ శ్రీమతి సోడే వెంకమ్మ , మాజీ జడ్పీటీసీ సభ్యులు శాఖమూరి సంజీవులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వేలేరుపాడు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, గ్రామ రెవిన్యూ అధికారులు, రెవిన్యూ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన మరియు వ్రక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు మరియు ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను శ్రీ యన్. సురేంద్ర, డిప్యూటీ తహశీల్దారు, మరియు సర్పంచ్ వారి చేతుల మీదగా అందించడం జరిగింది. సీనియర్ ఓటర్లను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఉత్తమ దీూా లుగా టి. వెంకట రమణ మరియు సంగీత రావు లను గుర్తించి వారికి బహుమతులను అందించడం జరిగింది. ఓటుహక్కుపై ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# ఉపాధి హామీ పథకం రక్షణకై-సీపీయం పార్టీ దశాలవారి పోరాటాలను జయప్రదం చేయండి




**డోన్ ప్రజాజ్యోతి :** గ్రామీణ వలసలను నివారించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో 2005లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం విబిజి రాం జీ పేరుతో కొత్త బిల్లు తీసుకొచ్చి నీరుగార్చి రద్దు చేయాలన్న పన్నాగంతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు సీపీఎం పార్టీ నిర్వహించే దశల వారి పోరాటాలలో వ్యవసాయ కార్మికులు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్,సీఐటీయు పట్టణ కార్యదర్శి శివరాం పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం పట్టణ కమిటి సభ్యులు వెంకటేష్ గౌడ్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, శివరాం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కొత్త చట్టం వల్ల ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవుతుందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందన్నారు. పని పొందడాన్ని హక్కుగా మార్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పక్కన పెట్టాలని నిర్ణయించడం పేదలపై కేంద్ర ప్రభుత్వం చేసిన క్రూర దాడి. దాని స్థానంలో పరిమిత నిధుల తో అరకొరగా ఉపాధి కల్పించడానికి అవకాశం కల్పించే వికసిత్? భారత్? గ్యారంటీ ఫర్? రోజ్?గార్? అండ్? ఆజీవిక మిషన్? (గ్రామీణ్?) (విబిజి-రాంజి) అనే కొత్త పదకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య దీనికి సంబంధించిన బిల్లును కూడా లోక్?సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కేంద్రం ప్రతిపాదించిన ఈ కొత్తబిల్లు ఉపాధి పొందడం హక్కు అనే భావనను పూర్తిగా తుడిచి పెట్టేస్తుంది. చట్టాన్ని పథకంగా పరిమితం చేయడం ద్వారా ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై పేదలు ఆధారపడేలా చేస్తుంది. ఇప్పటి వరకు కూలీల డిమాండ్? బట్టి ఉపాధిని కల్పించే విధానాన్ని మార్చివేసి స్థానికంగా అవసరం ఉంటేనే పనులు కేటాయించే పద్ధతిని అమలు చేయనున్నారు. చట్టానికి ఇప్పటిదాకా ఉన్న మహాత్మాగాంధీ పేరును కూడా నూతన బిల్లు తొలగిస్తుంది. నిధుల కోసం రాష్ట్రాలను మరింతగా కేంద్రంపై ఆధారపడేలా చేస్తుంది. తద్వారా, పేదలకు పెనుభారంగా మారుతున్న ఉదారవాద ఆర్థిక సంస్కరణల ఎజెండాను మరింతగా ముందుకు తీసుకుపోవడానికి కేంద్ర ప్రభుత్వానికి అవకాశం దొరుకుతుంది. వామపక్షాల మద్దతుతో దేశాన్ని పాలించిన తొలి యుపిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించింది. సార్వత్రిక ఉపాధి హక్కును సాధించాలనే లక్ష్యంతో ఈ చట్టాన్ని అప్పటి ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ఈ చట్టం అమలు గ్రామాల ఆర్థిక,సామాజిక స్థాయిల్లో ఆశ్చర్యకరమైన మార్పును తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారమే గ్రామీణాబివృద్ధికి ఇది గొప్పగా దోహదపడింది. గ్రామీణ నిరుద్యోగానికి కొంతవరకు పరిష్కారంగా నిలిచింది. దీని ద్వారా లభించిన పనుల్లో దేశ వ్యాప్తంగా 50 నుండి 60 శాతం వరకు మహిళలే పాల్గొన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఇది వారి సాధికారతకు మార్గం వేసింది. ఉపాధి కోసం నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నుంచి గ్రామీణులను కొంత మేరకు కాపాడింది. కరువు కాటకాలు విరుచుకుపడినప్పుడు అండగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో,వ్యవసాయ పనుల్లో కూలీ రేట్లకు స్థిరత్వాన్ని తీసుకువచ్చింది. పేద ప్రజలకు ఉపయోగపడిన చట్టం మరొకటి లేదని చెప్పవచ్చు వారన్నారు. బిజెపి అనుసరించే భూస్వామ్య,పెట్టుబడిదారీ, మతవాద రాజకీయ ఎజెండాకు ఇది భిన్నం! మహాత్మా గాంధీ పేరు కూడా వారికి తీవ్ర అసహనాన్ని కలిగించింది. అందుకే, అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ చట్టాన్ని నీరుగార్చే కుట్రలు ఎన్నో చేశారు. నిధులు కోత పెట్టడంతోపాటు,చేసిన పనికి కూలీ ఇవ్వకపోవడం, అనేక ఆంక్షలు విధించడం వంటి చర్యలకు దిగారు. చివరకు ఉపాధి హామీ చట్టం లక్ష్యాన్నే ధ్వంసం చేస్తూ,దానితో ఏ మాత్రం పోలిక లేని 'విబిజి-రాంజి'ని రూపొందించారు. దీని ద్వారా చట్టం అమలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తున్నారు. బిల్లులో పేర్కొన్న అంశాల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రాల వాటా ఉన్న 10 శాతం మొత్తాన్ని 40 శాతానికి పెంచనున్నారు. ఈ ఒక్క చర్య వల్లే మన రాష్ట్రంపై నాలుగువేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని అంచనా! ఇది 11 కోట్ల మంది కూలీల ఉపాధికి గండి కొడుతుంది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు ఎంత నిధి ఇవ్వాలన్నది కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. కేటాయింపును మించి ఖర్చు చేస్తే (పేదలకు పనులు కల్పిస్తే) ఆ మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వమే భరించాలి. అదే విధంగా ఉపాధి కల్పించలేకపోతే పరిహారాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలి! దీని అర్ధం నిధులు సమకూర్చే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం చట్టపరంగా తప్పుకోవడమే! వ్యవసాయ పనుల కాలంలో 60 రోజుల వరకు ఉపాధి పనులను నిలిపివేయవచ్చని బిల్లులో పేర్కొనడం,కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసే రంగాల్లోనే పథకం అమలవ్వాలనే నిబంధన విధించడం ఎవరికి మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచుతున్నట్లు పేర్కొనడం కూడా కేవలం ప్రచారానికే తప్ప ఆచరణలోకి రాదు. ఈ నేపథ్యంలో పేద ప్రజలకు అన్ని విధాల హాని చేసే కేంద్ర ప్రభుత్వ చర్యను ప్రతిఘటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. కావున జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రక్షణకై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే దశల వారి పోరాటాలలో పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులు పాల్గొని రక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులుశ్రీనివాసులు, నక్కి హరి,రాంమూర్తి, కుల్లయ్యప్ప,అశోక్, రామచంద్రుడు,వాణి పాల్గొన్నారు.

# హైదరాబాద్ మాస్టర్ చెఫ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన కోట్ల



**డోన్ ప్రజాజ్యోతి :** పట్టణం ఉడుములపాడు గ్రామ సమీపంలో నూతనంగా ప్రారంభమైన హైదరాబాద్ మాస్టర్ చెఫ్ రెస్టారెంట్, ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి ఆదివారం ఉదయం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన హైదరాబాద్ మాస్టర్ చెఫ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రుచి కరమైన, నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందుబాటు ధరలో అందించాలని ఆకాంక్షించారు. స్థానికులకు ఉపాధి కల్పించడంలో హోటల్ యాజమాన్యం తీసుకున్న చరవను ఆయన అభినందించారు. సాంప్రదాయ దమ్ బిర్యాని, చికెన్ కబాబ్స్, మరియు ప్రత్యేక పల్లవ్ నియో జకవర్గం లోని అత్యుత్తమ రు చులనుఅందించే హైదరాబాద్ మాస్టర్‌చెఫ్‌హోటల్‌గాఇదినిలుస్తుందని యాజమా న్యం భీమా వ్యక్తం చేసింది. ఈ కార్య క్రమంలో లక్కసాగరం లక్ష్మిరె డ్డి, ఓబు లాపురం శేషి రెడ్డి, డోన్ మున్సిపల్‌కమీషనర్ ప్రసాద్‌గౌడ్,టీడీపినాయకులు, కార్యకర్తలు,హోటల్‌యాజమా న్యం,సిబ్బందితదితరులుపాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు గారి కృషి పట్టుదలతో అమరావతిలో శరవేగంగా అభివృద్ధి పనులు

**గతంలో జగన్మోహన్ రెడ్డి భూరక్షణ పథకం కాదు భూభక్షక పథకం తీసుకొచ్చారు**

**జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేసి రుషికొండ ప్యాలెస్ నిర్మాణం**

**గాజుల ఖాదర్ భాష తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి**



**రాయచోటి జనవరి 25 ప్రజా జ్యోతి :** గతంలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని అబద్ధాల ఆంధ్ర రాష్ట్రంగా మార్చారని గాజుల ఖాదర్ భాషా పేర్కొన్నారు. ఆదివారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా మార్చాలని అహర్నిశలు కష్టపడుతుంటే ఓర్వలేక వైసిపి నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు వైసిపి పాలనలో కోవిడ్ పేరిట ప్రజల సొమ్ము కోట్ల రూపాయలు కాజేసింది వైసిపి ప్రభుత్వం కాదా అని సూటిగా ప్రశ్నించారు ? జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన పూర్తిగా ఎగనామాలతోనే ప్రారంభమైందని నవరత్నాలు అని చెప్పి నవతూట్లు పొడిచి ప్రజలకు మోసం చేయడము మహిళలకు . నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రతి ఏటా విడుదల చేస్తామని చెప్పి మోసం చేసి ఇప్పుడు వారి మోసాన్ని కప్పు పుచ్చుకునేందుకు ఏదో ఒక రీతిలో జగన్మోహన్ రెడ్డి గారు కూటమి ప్రభుత్వంపై అబండాలు వేస్తున్నారని చెప్పారు మాటలతో చెప్పే ప్రభుత్వం వైసీపీ అయితే చేతలతో చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని రాష్ట్ర ప్రజలందరికీ ఈ విషయం తెలుసు అని తెలిపారు మాజీ మంత్రి జోగి రమేష్ సీఎం చంద్రబాబు గారికి మరియు మంత్రి నారా లోకేష్ గారికి సవాళ్లు విసిరే స్థాయి జోగి రమేష్ కు లేదని చెప్పి చెప్పారు నకిలీ మద్యం కేసులో ఆయనపై పూర్తిగా ఆధారాలు ఉన్నందుకే చట్టం తన పని తాను చేసుకు పోయిందని జోగి రమేష్ తెలుసుకుని వక్ర పూరిత మాటలు ఆయన చేస్తున్న సాంఘిక కార్యక్రమాలు మద్యం కుట్ర ఘటనలో అతనేఅడ్డంగా దొరికారని తెలిపారు గతంలో వైసీపీ రెవెన్యూ వ్యవస్థను కూడా గందరగోళం చేసిందని వెబ్లాండ్ వన్ లోని భూములు పక్కన పెట్టీ వెబ్ ల్యాండ్ టు కి మార్పుతో గందరగోళం సృష్టించారని చెప్పారు గతంలో అర్హత లేని లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేసి డివియేషన్ భూములను కూడా రిజిస్ట్రేషన్ చేశారని గాజుల ఖాదర్ భాషా తెలిపారు తెలుగు దేశం ప్రభుత్వం ఎప్పటికీ అభివృద్ధి అజెండాగా పనిచేస్తున్నది తప్ప ప్రజల భవిష్యత్తు ఆలోచించి నారా చంద్రబాబు నాయుడు గారు నారా లోకేష్ బాబు గారు నిరంతరం కష్టపడుతున్నారని తెలిపారు సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేసిన ఏకైక ప్రభుత్వంకూటమి ప్రభుత్వమని తెలిపారు అన్నదాత సుఖీభవ సమర్థవంతంగా అమలు చేస్తూ దీపం టు కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణం 16347 పోస్టులను భర్తీ చేసి మాట తప్పని మడమ తిప్పని ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారని తెలిపారు.

# పోరుమామిళ్లలో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం

**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆదివారం రంగసముద్రం-1 లో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ర్యాలీ నిర్వహణ ఓటుపై అవగాహన కల్పిస్తూ స్థానికంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చంద్రమోహన్ రెడ్డి, మహిళా పోలీస్ వసుధార మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. యువతకు అవగాహన కొత్తగా ఓటు హక్కు పొందిన యువతకు ఓటు నమోదు మరియు దాని ప్రాముఖ్యత పై ప్రత్యేక అవగాహన కల్పించారు.




# సమాజహితానికి అంకితమైన సేవలకు సత్కారం.

**పాలకొల్లు ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్‌కు వరుసగా రెండోసారి కమిషనర్ అవార్డు.**

**వ్యసన రహిత యువతే లక్ష్యంగా అవగాహన ఉద్యమం**

**అక్రమ మద్యం, బెల్ట్ షాపులపై ఉక్కుపాదం.**



**పాలకొల్లు జనవరి 25 ప్రజాజ్యోతి ప్రతినిధి :** ప్రభుత్వ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, సమాజ రక్షణే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తున్న పాలకొల్లు ఎక్సైజ్ సర్కిల్ సీఐ మద్దాల శ్రీనివాస్ మరోసారి ప్రతిష్టాత్మక గౌరవాన్ని అందుకోనున్నారు. ఆయనకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కమిషనర్ అవార్డు వరించడం ఇది వరుసగా రెండవసారి కావడం గమనార్హం.గత ఏడాది 2025 జనవరి 26న నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో అప్పటి ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఐఏఎస్ చేతుల మీదుగా కమిషనర్ అవార్డు స్వీకరించిన సీఐ శ్రీనివాస్, ఈ ఏడాది కూడా 2026 జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా అదే గౌరవాన్ని అందుకోబోతున్నారు.పాలకొల్లు సర్కిల్ పరిధిలో అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై ఉక్కుపాదంతో చర్యలు చేపట్టి, బెల్ట్ షాపుల వ్యవస్థీకృత నిర్వహణకు చెక్ పెట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటూ, ఎక్సైజ్ శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేశారు.అంతేకాకుండా, సమాజ భవిష్యత్తైన యువతను వ్యసనాల బారిన పడకుండా కాపాడాలన్న సంకల్పంతో, పాలకొల్లు పరిధిలోని కళాశాలలు, పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో చైతన్యం కల్పిస్తున్నారు. యువతను సరైన మార్గంలో నడిపించే ఈ సేవలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి.ఉద్యోగ బాధ్యతలను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రజారోగ్యం, యువత భవిష్యత్తు పరిరక్షణకు అంకితమవుతున్న అధికారిగా సీఐ మద్దాల శ్రీనివాస్ నిలుస్తున్నారు. ఈ క్రమంలో ఆయన సేవలకు గుర్తింపుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమిషనర్ అవార్డు వరించడం పట్ల ఆయన స్టేషన్ సిబ్బంది,పాలకొల్లు ప్రజలు,అధికార వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రంగస్థలం నటుడు, దర్శకుడు తిరుమల కామేశ్వరరావు మృతికి సంతాపం.



**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.జనవరి 25.** భీమవరం నాటక కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు రంగస్థలం నటులు, దర్శకులు, నాటక గుణ నిర్ణేత, కళా పోషకులు, భీమవరం కు చెందిన తిరుమల కామేశ్వరరావు వయోభారంతో హైదరాబాద్ లో కుటుంబ సభ్యుల వద్ద ఉంటూ అనారోగ్యం తో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మూడు రోజుల క్రితం మృతి చెందారు. తిరుమల కామేశ్వరరావు మృతి వార్త తెలిపి భీమవరం, వీరవాసరం, తోలేరు,పాలకొల్లు కొంతేరులలో గల నాటక పరిషత్తుల నిర్వాహకులు, పలువురు రంగస్థల కళాకారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో ఉన్న కామేశ్వరరావు కుమారుడు తిరుమల అరవింద్ కు వారి కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలిపారు. విద్యార్థి దశ నుండి నాటక రంగంపై మక్కువ పెంచుకున్న తిరుమల కామేశ్వరరావు ఎన్నో నాటకాలు నాటికలలో పలు పాత్రలు పోషించారు. భీమవరంలో భీమవరం నాటక పరిషత్ ఏర్పాటు చేసి నాటిక పోటీలు నిర్వహించారు ఉద్యోగ రీత్యా హైదరాబాదు విశాఖపట్నం లో ఉన్నప్పుడు రంగస్థల నటునిగా కొనసాగటమే కాకుండా నాటక పరిషత్ లకు ప్రోత్సాహం అందించటం రంగస్థల కళాకారులకు అవసరమైనప్పుడు ఆర్థిక సాయం అందించటం చేసేవారు. భీమవరం హౌసింగ్ బోర్డ్ లో ఉంటూ బీబీ నాంచారి నాటకాన్ని తయారు చేయించి ఆదిత్య కళా వేదికపై ప్రదర్శింపజేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలికి అభిమానిగా ఉన్న ఆయన ప్రజానాట్యమండలి కార్యక్రమాలలో పాల్గొనేవారు. కామేశ్వరరావు మృతి నాటక రంగానికి, భీమవరం కళా రంగానికి ఎంతో తీరని లోటని ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సీతారాం ప్రసాద్ పేర్కొన్నారు. భీమవరం, పాలకొల్లు వీరవాసరం, తోలేరు కొంతేరు లలో కళా పరిషత్ లు నిర్వహించే నాటిక పోటీలకు నిర్వాహకుల ఆహ్వానంపై పాల్గొనేవారు. తిరుమల కామేశ్వరరావు మృతి పట్ల పోకస్ అధ్యక్షులు గొన్నాబత్తుల మల్లేశ్వరరావు కళారంజని వ్యవస్థాపక అధ్యక్షులు జవ్వాది దాశరధి శ్రీనివాస్ వీరభద్ర వీరవాసరం నాటక పరిషత్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ తోలేరు నాటక పరిషత్ యస్ సత్యనారాయణ మూర్తి విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ వెంకట సాయి మావుళ్ళమ్మ సూర్యోదయ నాటక పరిషత్ అధ్యక్షులు పులగం శివ నాగ నరసింహారావు గురజాడ కలానికేతన్ మామిడిపల్లి సత్యనారాయణ వండర్ కిడ్స్ కాన్వెంట్ అధినేత అల్లు రామకృష్ణ చెప్పిన శ్రీనివాస్ కళాకారులు చాంద్ భాషా తిరుమాని కామేశ్వరరావు తిరుమాని చంటి రాజు రమణ కవి లింగం సత్యనారాయణ రమణ కాటి వెంకటరత్నం కడలి నాగేశ్వరరావు పాలకొల్లు పట్టణ నటీనట సమాఖ్య సభ్యులు. పాలకొల్లు కళాపరిషత్ సభ్యులు రసధుని సాహితీ సంస్థ అధ్యక్షులు కొట్టి భాస్కర రావు నటులు, రచయిత తాళాబత్తుల వెంకటేశ్వరరావు, నటులు గుణనిర్ణేత మానాపురం సత్యనారాయణ, రంగస్థల నటులు కొట్టి రామం ఇనుముల వెంకటేశ్వరరావు తదితరులు సంతాపం తెలిపినవారిలో ఉన్నారు.

# గౌరీదేవిపేటలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**ఓటు హక్కుపై చైతన్యం.. ముగ్గుల పోటీలతో సంబరం!**

**ముగ్గుల పోటీలతో ప్రజాస్వామ్య చైతన్యం**

**ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు,ఆకట్టుకున్న ముగ్గులు**

**విజేతలకు నగదు బహుమతులు అందజేసిన అమరవరపు రాము**

**బాధ్యతగల ఓటర్లుగా ఉండాలని పిలుపు**



**ఎటపాక,జనవరి 25,ప్రజాజ్యోతి:** ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.స్థానిక విఆర్వో కన్నమ్మ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు గౌరీదేవిపేట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము తన సొంత నిధులతో నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ. 1000, ద్వితీయ బహుమతిగా రూ. 516లను ఆయన విజేతలకు అందజేసి వారిని అభినందించారు.ఈ సందర్భంగా అమరవరపు రాము మాట్లాడుతూ, 2011 నుండి ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. భారత ఎన్నికల కమిషన్ స్థాపించబడిన రోజును పురస్కరించుకుని,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు."ఓటు అనేది కేవలం మన హక్కు మాత్రమే కాదు,అది ప్రతి పౌరుడి బాధ్యత.ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, స్వేచ్ఛగా, నిజాయితీగా ఓటు వేసి దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి. బాధ్యత గల ఓటర్లు ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది." అని ఆయన వ్యాఖ్యానించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విఆర్వో కన్నమ్మ, గ్రామ ఉప సర్పంచ్ మడకం నరసింహారావు,పాఠశాల విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హర్షవల్లి లయన్స్ క్లబ్ వితరణ




**శ్రీకాకుళం:** రథసప్తమి వేడుకలు సందర్భంగా స్థానిక సూర్యనారాయణ స్వామి ఆలయ సమీపంలో హర్షవల్లి లయన్స్ క్లబ్ వితరణ చేసిన రథసప్తమి ప్రసాదాన్ని, మజ్జిగను మరియు శనగల ప్రసాదాన్ని భక్తులు ఎంతో ఆత్మీయంగా స్వీకరించి వారి దాహార్తిని తీర్చుకున్నారు ...
ఈ కార్యక్రమంలో హర్షవల్లి లయన్స్ క్లబ్ సీనియర్ మెంబర్లు లయన్స్ ఇంటర్నేషనల్ ప్రాంతీయ చైర్మన్లు లయన్ హారిక ప్రసాద్ లయన్ వావిలపల్లి జగన్నాథ నాయుడు లయన్ కరణం శోభారాణి మాట్లాడుతూ ప్రతి ఏడాది రథసప్తమి రోజు అన్న ప్రసాద వితరణను తమ హర్షవల్లి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం ద్వారా అందజేస్తున్నట్లు తెలియజేశారు.. ఈ ఏడాది భక్తజన సందోహం పదివేల మంది భక్తులు అన్నప్రసాదాలు భక్తులు స్వీకరించి తమ సంతృప్తిని వ్యక్తం చేయడం తమకు ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో హర్షవల్లి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం కార్యనిర్వాహక వర్గ సభ్యులు లయన్ పిరియా మాధవి లయన్ చందక నిహార్ లయన్ మజ్జి సుమన్, లయన్ సత్యవరపు లక్ష్మణ్, లయన్ డాక్టర్ హారిక , లయన్ జయంతి నాయుడు, లయన్ బాలాజీ, శ్రీమతి రామలక్ష్మి , హారిక కన్స్ట్రక్షన్స్ అండ్ కన్సల్టెంట్స్ శ్రీకాకుళం సిబ్బంది ఈ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమానికి వేదికనిచ్చిన హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మేనేజ్మెంట్, జిల్లా అధికార యంత్రాంగానికి, తమకు సహకరించిన జోన్ చైర్మన్ రమణ సాహు లకు హృదయపూర్వకంగా హర్షవల్లి లయన్స్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు..

# పోడూరులో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు.

**8 మంది సీనియర్ ఓటర్లకు సన్మానం.**




**పాలకొల్లు /పోడూరు. ప్రజా జ్యోతి రిపోర్టర్. జనవరి 25.** జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు పోడూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలో వివిద గ్రామాలకు చెందిన ఎనిమిది మంది సీనియర్ సిటిజన్ ఓటర్లను రెవిన్యూ అధికారులు శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా పోడూరు మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందచేశారు. 80శాతం పైబడి ఓటరు మ్యాపింగ్ చేసిన ఉత్తమ బిఎల్వోలకు ఈ వేడుకలలో ప్రశంసా పత్రములు అ ందచేశారు. అనంతరం ఓటరు ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వి ద్యా శాఖాధికారి జి విజయ్ కుమార్, జిన్నూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి డి టి సత్యనారాయణ, అర్ ఐ రాంబాబు, రెవిన్యూ సిబ్బంది బిఎల్వోలు, విఆర్వోలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న డోన్ డిఎస్పి శ్రీనివాస్



**డోన్ ప్రజాజ్యోతి :** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడంలో డోన్ డీఎస్పీ శ్రీనివాస్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈనెల 30 న అజ్మీర్ లో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై పోటీలకు వెళ్ళడానికి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న డోన్ మండలం కోచెర్వు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్, స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థలో వాలంటీర్ గా సేవలు చేసే గ్రామీణ క్రీడాకారుడు నారాయణ స్వామికి తన వంతు సహాయంగా 5000 రూపాయల ఆర్థిక సహాయం డీఎస్పీ శ్రీనివాస్ అందించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, నారాయణ స్వామి, భాస్కర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌ను సంపూర్ణ పరిశుభ్రమైన రాష్ట్రంగా (స్వర్ణాంధ్ర) మార్చడం మన అందరి బాధ్యత



**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** ప్రిన్సిపల్ డేవిడ్ రాజ్ వైద్య సేవలు విద్యార్థులకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ముఖ్య సూచనలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడటం.ఆరోగ్యకరమైన సమాజం కోసం కొన్ని పరిశుభ్రత కేవలం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, అది సామాజిక బాధ్యత కూడా. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో చిన్నతనం నుంచే సేవాభావాన్ని, బాధ్యతను పెంచుతాయి.తడి చెత్త – పొడి చెత్త: చెత్తను వేరు చేయడం వల్ల పారిశుధ్య నిర్వహణ సులభమవుతుంది.ప్లాస్టిక్ నియంత్రణ: సింగిల్ యూజ్ ప్లాస్టిక్?ను తగ్గించడం వల్ల భూగర్భ జలాలు, పర్యావరణం దెబ్బతినకుండా ఉంటాయి.వ్యాధుల నివారణ: మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా దోమల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను అరికట్టవచ్చు.

# పోరుమామిళ్ల లో రోడ్డు ప్రమాదం



**పోరుమామిళ్ల అర్బన్ జనవరి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** మృతుడు అయిన బోయలకుంట సుభాన్ భాష వయస్సు 18 సంవత్సరాలు, తండ్రి వెంకటేష్, రంగసముద్రం గ్రామం, పోరుమామిళ్ల మండలం మైదుకూరు నుండి పోరుమామిళ్ల వెళ్ళు మెయిన్ రోడ్డు, వసుందర కళ్యాణమండపము వద్ద రన్నింగ్ లో ఉన్న ట్రాక్టరు వెనుక వైపు నుండి పరిగెత్తుకుంటూ పోయి ట్రాక్టరు ఇంజను మరియు ట్రాలీ కి మధ్యలో ఉన్న నగలు పై కాలు పెట్టి ఎక్కబోగా ప్రమాదవ శాత్తు కాలు జారి అదుపు తప్పి క్రిందపడాడని, ట్రాక్టరు ట్రాలీ టైరు మృతుని పై ఎక్కగా రక్త గాయాలు అయ్యాయని 108 అంబులెన్స్ లో పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చి చేర్పించగా, డాక్టరు గారు చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తీసుకొని వెళ్ళమని చెప్పగా వెంటనే రిమ్స్ కు తీసుకొని వెళ్ళగా అక్కడ డాక్టరు గారు మరల తిరుపతి కి తీసుకొని వెళ్ళమనగా కడప నుండి తిరుపతి కి వెళుతుండగా మార్గమధ్యలో కుక్కలదొడ్డి వద్ద చనిపోయాడని ఫిర్యాది బోయిలకుంట్ల వెంకటేష్, వయస్సు: 49 సంవత్సరాలు, తండ్రి: సుబ్బన్న, రంగసముద్రం గ్రామం, పోరుమామిళ్ల మండలం పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు ఇవ్వగా రాజశ్రీ పోరుమామిళ్ల ాబఎ–×అంజూవక్షీశీతీ =.ఎ.కొండారెడ్డి గారు కేసు నమోదు చేయడమైనది.

# లక్కిరెడ్డిపల్లిలో ఘనంగా ఓటర్స్ దినోత్సవం

**సీనియర్ ఓటర్లను సన్మానం. సయ్యద్ ముక్తార్ అహ్మద్**



**లక్కిరెడ్డిపల్లె, జనవరి 25 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో ఓటర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీలో లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ పాల్గొని ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ర్యాలీ ద్వారా ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు.ఓటర్స్ దినోత్సవం సందర్భంగా 70 సంవత్సరాలు నిండిన సీనియర్ ఓటర్లను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ అధికారులు, బిఎల్వోలు పాల్గొని సీనియర్ ఓటర్లకు అభినందనలు తెలిపారు.అధికారులు పేర్కొన్నారంటే ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# దర్శి నాగేశ్వరరావు కుటుంబ సభ్యుల ను పరామర్శించిన.. మాజీ ఎమ్మెల్యే కదిరి



**కనిగిరి జనవరి 25 ప్రజాజ్యోతి:** సియస్ పురం మండలం తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యులు దర్శి నాగేశ్వర రావు ఇటీవల అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ఆదివారం నాగేశ్వర రావు నివాస గృహానికి వెళ్లి వారి కుమారులు దర్శి పార్థసారధి ,రవి చంద్ర లను పరామర్శించి సానుభూతి తెలియజేసారు. నాగేశ్వర రావు కుటుంబంతో వ్యాపార రీత్యా, రాజకీయ పరంగా ఎంతో సాన్నిహిత్య సంభందాలు ఉన్నాయని బాబురావు పేర్కొన్నారు. నాగేశ్వరావు అకాలమరణం చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమం లో కదిరి ప్రకాష్ రావు, సత్యనారాయణ, దర్శి కృష్ణయ్య, పందిళ్ళ ఎల్లయ్య ,దర్శి ప్రకాశం ,దర్శి ఆదినారాయణ, మునగల నారాయణ రెడ్డి,కొట్టె శ్రీనివాసులు,ధనెంకుల పాపారావు ,ధనెంకుల పోలయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం టూ అమరావతికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి...!!

### బీసీ సంఘం నాయకులు పటాపంచల విన్నపం...!!



**జి.కొండూరు:(జనవరి 25,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** అమ రావతి రాజధాని త్వరితగతిన అభివృద్ధికి నోచుకోవడం అభినందనీయ మని ,ఆదివారం మైలవరం నియోజవర్గ బీసీ సంఘం నాయకులు పటాపంచల నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏపీ రాష్ట్రానికి రాజధానిగా అమ రావతిని అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడుతున్నారన్నారు.నేడు రాజధాని అమరావతిలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,అలాగే అనేకమంది ఉద్యోగస్తులు అమరావతిలో ఉద్యోగాలు చేస్తున్నారని, అలాగే అనేక మంది చిరు వ్యాపారస్తులు, అనేక ప్రాంతాల నుండి అమరావతికి వెళ్తూ వ్యాపారాలు చేస్తున్నారన్నారు. మన మైలవరం నియోజకవర్గం నుండి కూడా ప్రతిరోజు రోజువారి కూలీలు చేసే కార్మికులు, అలాగే చిరు ఉద్యోగస్తులు, వ్యాపార వర్తకులు, ఇలా అనేకమంది మైలవరం నుండి అమరావతికి ప్రతిరోజు వెళ్లి వస్తున్నారని,ఈ తరణంలో విజయవాడ ఆర్టీసీ డిపో వారు మైలవరం టూ అమరావతి రాజధాని కి ప్రత్యేక బస్సులను రెండు ఏర్పాటు చేయాలని, బీసీ సంఘం నాయకులు పటాపంచల నరసింహారావు కోరారు. ఈ విషయంపై ఆర్టీసీ డీఎం కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు పటాపంచల తెలిపారు. అలాగే స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పటాపంచల తెలిపారు.

# ఎస్సీ గ్రామాల్లో పున్నయ్య కమిషన్ నివేదిక అమలు చెయ్యాలి.

### అడ్వకేట్ పి సుధీర్



**ఐ పోలవరం ప్రజా జ్యోతి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో జస్టిస్ పున్నయ్య కమిషన్ నివేదికను ప్రభుత్వం అమలు చేయాలని అడ్వకేట్ పి సుధీర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఐ. పోలవరం మండలం టి. కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని సీతన్న చెరువు, పెదమడి గ్రామాల్లో గడపగడపకు అంబేద్కర్ ఇజం రాజ్యాంగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ శిల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ల దాటినా ఎస్సీ ఎస్టీ గ్రామాల్లో గృహాలు, రోడ్లు, స్మశాన వాటికలు, త్రాగునీరు, బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ , ఎస్సీ హాస్టల్స్ కు సరైన నిధులు మంజూరు చేయడంలో ప్రభుత్వాలు వివక్షత చూపుతున్నాయి అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన హక్కుల్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం మనువాద పార్టీలు రాజ్యాంగానికి తూట్లు పెడుతున్నాయని ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు గడపగడపకు అంబేద్కర్ ఇజం కార్యక్రమాన్ని చేపట్టినట్లు అడ్వకేట్ పి.సుధీర్ పేర్కొన్నారు.అలాగే ఎస్సీ ఎస్టీలకు రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు అంబేద్కర్ కల్పించాలని అంతమాత్రాన రాజకీయ ప్రజాస్వామ్యం రాదన్న సామాజిక కార్యకర్త కుంచే చినబాబు అన్నారు. ప్రతి మండల కేంద్రంలోనూ రాజ్యాంగంపై అవగాహన సదస్సు నిర్వహించి ఎస్సీ ఎస్టీ సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో బుడితి శరత్ బాబు, స్థానిక గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బుడితి శరత్ బాబు, స్థానిక గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శిల్ప హాస్పిటల్ లోసాహసోపేతమైన వైద్య ఘటన



**డోన్ ప్రజాజ్యోతి:**డోన్ పట్టణంలో ఆదివారం అరుదైన, సాహసోపేతమైన వైద్య ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని శిల్ప హాస్పిటల్లో ప్యాపిలి మండలం ఊటకొండ గ్రామానికి చెందిన ఓ మహిళకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. మహిళ కడుపులో సుమారు 4.5 కిలోల ఫైబ్రాయిడ్ కణితి గడ్డలు ఉన్నట్లు వైద్య పరీక్షల్లో గుర్తించారు. అలాగే ఆమె దీర్ఘకాల రక్తహీనతతో బాధపడుతున్నట్లు వెల్లడైంది. డాక్టర్లు మాధవ్ కృష్ణ, రమ్య శిల్పా ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. శస్త్రచికిత్స అనంతరం మహిళ ఆరోగ్యం మెరుగుపడుతోందని వైద్యులు తెలిపారు. మహిళలు శరీరంలో వచ్చే మార్పులు, దీర్ఘకాలిక నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రను తిప్పి కొట్టండి

### సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్




**బద్వేల్ జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం ప్రభుత్వం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను తిప్పి కొట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ .చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్డీఏ ప్రభుత్వం తీరును స్థానిక భగత్ సింగ్ నగర్ పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపిఎ ప్రభుత్వంపై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌళిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్ అండ్ అజీవిక మిషన్ (విబి–జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నది. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాలలో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబ డుతుంది. తద్వారా వారిని భూస్వాము లపై ఆధారపడేలా చేయడం గర్హనీయం. యంజీఎస్ఆ ర్ఆజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే అన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని అన్నారు. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచుతారు.ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తారన్నారు . మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుంది. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. పార్లమెంటు సమావేశాలలో పార్లమెంట్ సభ్యులు పెద్ద ఎత్తున నిరసన గల మెప్పిన హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమని, కనీసం పార్లమెంట్ లో పార్లమెంట్ సభ్యులకు గౌరవం ఇవ్వకుండా రాష్ట్రపతి ఆమోదం తెలపటం చూస్తుంటే మోడీ ప్రభుత్వం రాష్ట్రపతిపై ఎంత ఒత్తిడి తెచ్చిందో అర్థమవుతుందని వారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ పిలుపులో భాగంగా బద్వేలు నియోజక వర్గం లోని 7 మండలాల్లో నేటి నుండి (సోమవారం) గ్రామాలల్లో పర్యటించి ఉధికార్మికులను చేతన్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలపై పోరాటాలు రూపొందిస్తామని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, అనిల్ ఏరియా కమిటీ సభ్యులు , కే. బాబు , ఎం. విజయ రావు, జయరామరాజు , రామరాజు, చంద్రపాల్, మహబూబ్ బాషా, నారాయణ, భాష, శివరాం , చెన్నయ్య, సలీం, బన్నీ, పోలయ్య, దైవ దానం, రమణ, నరసింహ, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**కనిగిరి జనవరి 25 ప్రజాజ్యోతి :** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యిందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మండిపడ్డారు. ఆదివారం శీలంవారిపల్లెలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు దావోస్ పర్యటన పబ్లిసిటీలో పీక్ పెట్టుబడులను ఆహ్వానిం చడంలో వీక్ అని కదిరి బాబురావు ఎద్దేవా చేశారు .కూటమి ప్రభుత్వము ఏర్పడి 18 నెలలు కావస్తున్న నేటికీ కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, పక్క గృహాలు, మంజూరు చేయడంలో విఫలమయ్యారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి మోసం చేసారని విమర్శించారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పి పి పి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పి పేదలకు విద్యా వైద్యాన్ని దూరం చేయడం దారుణమన్నారు .ఈ సమావేశంలో ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు ,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పెరుగు సుబ్బరామయ్య ,ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ బుజ్జి ,చెన్నపునాయునిపల్లి సర్పంచ్ యనమల సుబ్బయ్య ,నూనె పోలయ్య ,వై గోపాల కృష్ణ ,పిసిపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి ,రెడ్డి, నరాల కొండారెడ్డి, వి.నాగిరెడ్డి, ముప్పూరి శ్రీనివాసులు,మడతల ఓబుల్ రెడ్డి, లింగాలదిన్నె నరసింహారెడ్డి, మూలె మాల్యాద్రి, మునగల నారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్ రెడ్డి,బలభద్ర జాన్ బాబు ,మేక భాస్కర్ కె రమణయ్య,మూరం కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం



### కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి

**కనిగిరి జనవరి 25 ప్రజాజ్యోతి :** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలనియు,ఓటు ఉన్న ప్రతీ ఒక్కరూ కూడా ప్రతీ ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి తెలిపారు.16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల నమోదు అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి కనిగిరి పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణములో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు అందరూ తమ ఓటు హక్కుని తమ జన్మ హక్కుగా భావించి సదరు ఓటుని ఎన్నికల సమయంలో వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కు ఉన్న ప్రాధాన్యత గురించి వివరించారు. యువతను ఉద్దేశించి ఓటు హక్కు యొక్క విలువలను మరియు ప్రాధాన్యతను గురించి తెలియజేశారు.సదరు వేడుకలలో కనిగిరి నియోజకవర్గం స్థాయి పరిధిలోని విద్యార్థులకు మూడు రోజులకు ముందుగా జూనియర్ స్థాయి మరియు సీనియర్ స్థాయి పరిధిలో నిర్వహించిన క్విజ్ వాచరర్ వచ్చిన మరియు డెబిట్ పోటీలకు సంబంధించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది అలాగే సీనియర్ సిటిజన్ పెన్షన్ల ఓటర్లను మరియు నూతనంగా ఓటు పొందిన యువతను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నర్రా జయలక్ష్మి ఏ ఎస్ ఓ రమణారెడ్డి ఎన్నికల ఉప తహసిల్దార్ రవిచంద్ర మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ విద్యాధికారి నారాయణరెడ్డి రామ్ రెడ్డి హై స్కూల్ హెడ్మాస్టర్ సంజీవరావు బూత్ లెవెల్ అధికారులు ఎన్నికల సిబ్బంది మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కు మనహక్కు!..



**వి.ఆర్.పురం,జనవరి25(ప్రజాజ్యోతి)** ఓటు హక్కు,మనహక్కు,జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని వడ్డిగూడెం,పంచాయతీలో,కొత్త ఓటర్లనుచేర్పించుట,ఓటర్స్ "మాపింగ్"చేశామని,తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,వివరించారు.ఆదివారం ఈసందర్భ ంగా ఆయన మాట్లాడుతూవరరామచం ద్రాపురం, మండలంలోని ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించామన్నారు.ప్రతీ పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగావిని యోగించుకోవాలని సూచించారు. ఓటు ద్వారా సరైన నాయ కత్వాన్ని ఎన్నుకునే అవకాశం లభిస్తుందని,ఓటు హక్కును,ఓటు శక్తిని,ఎవరూ తక్కువగా అంచ నా వేయలేరని తెలిపారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్ధాంధ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పట్టి శంకర్ రావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 24 :** రుద్రవరం సమీపంలో వెలిసిన శ్రీ లక్ష్మీ గోదా సమేత వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ మాట్లాడుతూ సూర్యుడు ఈరోజు నుంచి ఉత్తర దశకు తన దిశను మార్చుకుని పయనిస్తారు. అందువల్లనే రథసప్తమి వేడుకలను ఈరోజు జరుపుకుంటున్నాం. ఈరోజు నుంచి వాతావరణంలో వేడిమి ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో కోలాటం ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంగనాయకుల శెట్టి, కోశాధికారి ఈడికి కానాల నరసింహులు పలువురు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మానవతా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**లక్కిరెడ్డిపల్లి, జనవరి 25 ప్రజా జ్యోతి :** దేవలంపల్లి లో మానవతా ఆధ్వర్యంలో, రాయచోటి లక్ష్మి స్పెషాలీటి హాస్పిటల్ వారు ఉచితంగా వైద్య శిబిరం ఎర్పాటుచేసి 225 మందికి ఉచిత వైద్య సేవలు, మరియు ఉచితశీగా మందులు పంపిణి చేసారు. రాయచోటి కలెక్టర్ ఆఫీస్ కు దగ్గరలో అదునాతన వసుతలతో నిర్మించిన లక్ష్మి స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజంగ్ డైరెక్టర్ పి శివయ్య పరివేక్షణాలో డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ పగడాల మణికంఠ బాబు, డాక్టర్ భవ్య,డాక్టర్ నిషార్ అహ్మద్,డాక్టర్ చక్రవర్తి యాదవ్,డాక్టర్ జియావుళ్ళ జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనిక్,డాక్టర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మానవతా అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, ఛైర్మెన్ ఏ యస్ బాలసుబ్రహ్మణ్యం, సెంట్రల్ కమిటీ కన్వీనర్, వై. ప్రసాద్ యాదవ్, కన్వీనర్ ఆర్ శివయ్య, కోశాధికారి పి రవిశంకర్, డైరెక్టర్లు వి,రమణారావు, బి రామాంజ నేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఈ వి కృష్ణ చైతన్యరెడ్డి, గ్యాస్ మనోహర్ రెడ్డి, రెహమాతుళ్ళ పాల్గొన్ని మానవతా నెల వారి సమావేశం ఎర్పాటు చేసారు. అధ్యక్షులు,ఛైర్మెన్ మాట్లాడుతో మండలంలో ఇంకా పేద ప్రజల కోసం మరిన్ని ఉచిత ఆరోగ్య శిబిరాలు ఎర్పాటు చేస్తామ్మనారు ఈ కార్యక్ర మంలో లక్ష్మి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

# అతిరథ మహారధుల సమక్షంలో ముల్ల రజాక్ ప్రమాణ స్వీకారం.

## జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముళ్ళ రజాక్ కు టిడిపి సముచిత స్థానం.

## భూమా నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి ముళ్ల రజాక్.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 25:** రుద్రవరం మండల పరిధిలోని చిలకలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో జరిగినటువంటి ప్రమాణ స్వీకారం అతిరథ మహారధుల సమక్షంలో జరిగింది. ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ భార్గవ్ రామ్ ,జగత్ విఖ్యాత రెడ్డి సారథ్యంలో ముల్లా రజాక్ కి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా తెలుగుదేశం పార్టీ తనకు పదవీ బాధ్యతలు అప్పగించిందని ముళ్ల రజాక్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రముఖుల హర్షద్వానాలు ఆనందోత్సవాల మధ్య ముళ్ళ రజాక్ ప్రమాణస్వీకారం కార్యక్రమం అత్యంత వైభవంగా ఉత్సాహబరిత వాతావరణం జరిగింది.ఈ సందర్భంగా ముళ్ల రజాక్ మాట్లాడుతూ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తల అభివృద్ధి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రసంగించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి,ఎన్ఎండి ఫరూక్ మరియు ఎంఎల్ఏ నంద్యాల జిల్లా ప్రముఖ పార్టీ నేత గౌరు చరితారెడ్డి ఎన్ఎండి ఫిరోజ్ ఇతర పార్టీ ప్రముఖులు మరియు రుద్రవరం మండలం చిలకలూరు గ్రామం నుండి ఈడిగ రాముడు ముల్లా అన్వర్ సిరివెళ్ల హుస్సేన్ భాష ముళ్ల ఇమామ్ హుస్సేన్ ముళ్ల వన్నూరు సాహెబ్ గోపాల్ లక్ష్మీకాంత్ మాచినేనిపల్లి శ్రీను మందలూరు భాస్కర్ రెడ్డి కొమ్మలపాటి రాజారావు అల్లాడి శేఖర్ ముళ్ళ వన్నూర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పంచాయతీ ఎన్నికల్లో బిగ్గెస్ట్ మార్కు దిశగా!.

## అనుకూలంగా మార్చేందుకు మాస్టర్ ప్లాన్!..

## వ్యూహంఫలిస్తుందా?..

## రికార్డు క్రియేట్ చేస్తారా?..

## చరిత్ర తిరగరాస్తారా!..





**వి.ఆర్.పురం,జనవరి25(ప్రజాజ్యోతి)**తాజాగా పచోడ వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవి,ప్రజా ధర్భార్,సుడిగాలి పర్యటన, విజయవంతంగా సాగింది.విన్నపాలు,ఆంతరంగిక సమస్యలు,తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ ఏకతాటిపైకి వచ్చి ప్రజా ధర్భార్ విజయవంతం, తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,పెర్ఫార్మన్స్ సూపర్ సెక్స్ స్,సాధిం చారు. తెలుగుదేశంపార్టీలో కొత్త చేరికలు,పార్టీకి ఏమైనా ఉపయోగంలోకి వస్తాయాకంచుకోటలోపాగాఎంతవరకు ఉపయోగపడుతుంది.రేఖపల్లి అంబేద్కర్ కాలనీ అంటే వై.ఎస్.ఆం,అలాంటి కోటలో తెలుగుదేశంపార్టీ జెండా రెపరేపలు ఎంతలాభం?పరిస్థితి ఏంటీ?రేఖపల్లి పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీని విశ్వశిస్తారా?ఇప్పటి వరకు ఈ పంచాయతీలో సి.పి.ఎం,పార్టీ,వై.సి.పి,పార్టీ, అద్భుతమైన పెర్ఫార్మన్స్ చేశాయి.ఇప్పటి వరకు తుమ్మిలేరు పంచాయతీ తప్పితే! తెలుగుదేశం పార్టీ ఎక్కడా బోణీ కొట్టలేదు.చరిత్ర తిరగ రాస్తారాపాత చరిత్రకు స్వస్తిచెప్పి హిస్టరీ క్రియేట్ చేస్తారాఏదీ నిజం మౌతుంది.ఇంకొద్ది నెలల్లో వేచిచూడాలి. మండలంలో తెలుగుదేశం పార్టీ నూతన అధ్యాయానికి శ్రీకారం చుడుతుందా?పార్టీ బలాబలాలు అంచనావేయ డంలో తెలుగుదేశంపార్టీనేతల సహాకారం బొర్రా నరేష్ కుమార్,అందుతుందా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు అభిమన్యుడు పాత్ర పోషిస్తారా?అర్జునుడిలా విజయవిహారం చేస్తారామండలం లోఏంజరుగుతోంది.ఏంజ రగబోతోంది.11పంచాయతీల్లో ఈసారైనా తెలుగుదేశంపార్టీ బిగ్గెస్ట్ మార్కుసాధిస్తారా?వ్యూహ ప్రతీవ్యూహాల్లో రాజకీయచతురత ఎంతవరకుఫలిస్తుంది.రేఖపల్లి పంచాయతీలోగెలిస్తే చరిత్ర తిరగరాసే అవకాశాలు వచ్చినప్పటికీ ఆదిశగా!అడుగులు పడతాయా?ఆశావాహుల కలలు ఏలాఉన్నాయి.ఎత్తులు పైఎత్తులు,ఎవరికీ అనుకూలం.ఎవరికి ప్రతీకూలం కూటమిప్రభావంఎంత?కూటమి కలిసిపనిచేస్తే ప్రభావం ఏలా ఉంటుంది.చాప క్రింద నీరులా "భారతీయజ నతా"పార్టీ,విస్తరిస్తుంది.యూత్ లోజనసేన పార్టీకి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,అభిమానులు ఎలాగో ఉన్నారు.వారి ఓటింగ్ గెలుపోటములు నిర్ధారించే స్థాయిలో గట్టిగానే ఉన్నారు.జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,సౌమ్యుడు,యూత్ ని ఆకర్షించే ధీశాలి.మచ్చలేని నాయకునిగా మంచి గ్రాఫ్ ఉంది.ప్రజల్లోకి చొచ్చుకుపోయే తత్వం సాయికృష్ణకు,అదనపు ఆకర్షణ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,చరిష్మా గట్టిగా వాడుకోవడంలో దిట్ట.యూత్ ని మాటలతో తనవైపు ఆకర్షించేందుకు అస్త్రాలు వేసే సత్తాఉన్న యువకుడు జనసేన పార్టీ అధ్యక్షులు,ములకాల సాయికృష్ణ,ఆశక్తిగల రాజకీయాలు రేఖపల్లి పంచాయతీలో చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి.ఏది ఏమైనా!కూటమి వర్సెస్ ప్రతిపక్షాలు వెయిట్ అండ్ సీ!...

# మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబును సన్మానించిన ఏపీ ఎన్జీవో నేతలు




**జనవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** మాజీ ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు ఆదివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని ఏపీ ఎన్జీజివో హోమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు జె.రామసుబ్బయ్య, సెక్రెటరీ ప్రమీల ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. అనంతరం తాలూకా అధ్యక్షులు రామసుబ్బయ్య మాట్లాడుతూ అశోక్ బాబు 2014 సంవత్సరంలో రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న సమయంలో రాష్ట్ర విభజన అయినప్పుడు అప్పటి ప్రభుత్వంతో చర్చలు జరిపి 43శాతం పిట్మెంటు అలాగే హెచ్ఆర్ఏ 20శాతం ఇప్పించడంలో క్రియాశీలకంగా రాష్ట్ర జేఏసీ తరపున ఉద్యోగులు తరపున చర్చలు జరిపి ఉద్యోగులకు కానుకగా ఇప్పించారని, ఇంతటి గొప్ప వ్యక్తికి సన్మానించడం ప్రొద్దుటూరు తాలూకా కార్యవర్గానికి ఆనందంగా ఉన్నదని కొనియాడారు. తదుపరి రాష్ట్ర మాజీ అధ్యక్షులు అశోక్ బాబు మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో సంఘం కి ఎప్పటికీ ఉద్యోగుల పక్షపాతి మరియు ఉద్యోగుల సంక్షేమం కొరకు పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులుగా ఎవరు ఉన్నా ఆ బాధ్యత నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాలూకా ట్రెజరర్ సి సదాశివయ్య , వైస్ ప్రెసిడెంట్ నాగార్జున,జాయింట్ సెక్రెటరీ నారాయణరాజు, సుబ్బరాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.ప్రభంజన్ రెడ్డి, ఓంకార్, నరసింహ,బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,వెటర్నరీ డిపార్ట్మెంట్ ఉద్యోగులు మరియు పెన్షనర్లు నాగన్న, రాఘవ, లక్ష్మీ నారాయణ, దస్తగిరి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవానికి ముస్తాబైన మున్సిపల్ కార్యాలయం



**ఆళ్లగడ్డ జనవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం రేపు జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ముస్తాబయింది. మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో కార్యాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. రేపు ఉదయం జెండా ఆవిష్కరణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ కిషోర్ తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న ఎర్రముక్కపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి పూర్తి కోసం సీపీఎం దశల వారి పోరాటం!

## విలేకర్ల సమావేశంలో సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ వెల్లడి.



**జనవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** కడప నగరం ఎర్రముక్కపల్లె ప్రాంతంలో పెండింగ్ లో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారీ పోరాటాలు చేపట్టాలని నిర్ణయించినట్లు ఆ పార్టీ కడప నగర కార్యదర్శి రామమోహన్ తెలియజేశారు. ఆదివారం కడప నగరంలోని మృత్యుంజయకుంటలో ఉన్న సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రైల్వే బ్రిడ్జిని ప్రజల ఒత్తిడి మేరకు ఎర్రముక్కపల్లి వైపు మాత్రమే పూర్తి చేశారన్నారు. భాకరాపేట వైపు ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. ట్రాఫిక్ సమస్య ఉందని తక్షణమే స్పందించి రోడ్డుకు అడ్డుగా స్తంభాలు ఏర్పాటు చేసిన అధికారులు వేలాదిమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నా పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయడం మీద ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. రైల్వే, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సమన్వయం చేసుకుని అవసరమైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ తో ఈనెల 28 వ తేదీన బ్రిడ్జి దగ్గర సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. ఫిబ్రవరి రెండో తేదీన ప్రజలు చేసిన సంతకాలతో కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి సంతకాల కాపీలను జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని ఆయన తెలిపారు. అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే రానున్న కాలంలో రిలే దీక్షలు, తదితర రూపాల్లో కార్యాచరణను రూపొందిస్తామని ఆయన తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా అధికార యంత్రాంగం సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, నరసింహ,గోవిందు,తిమ్మయ్య పాల్గొ న్నారు.

# ఉత్తమ సేవలకు ఇంచార్జ్ కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకున్న సీనియర్ అసిస్టెంట్ కైగాల రామకృష్ణ



**తాళ్లపూడి,జనవరి25ప్రజాజ్యోతి న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 ను పురస్కరించుకొని జిల్లాస్థా యి లో ఉత్తమ ఎలక్షన్ సూపర్వైజర్ గా తాళ్లపూడి మండలం రెవెన్యూ శాఖ నుండి సెలెక్ట్ అయిన సీనియర్ అసిస్టెంట్ కైగాల వి వి రామకృష్ణ. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ (ఇంచార్జ్) మేఘా స్వరూప్ చేతులు మీదుగా అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ ఎన్ లక్ష్మీ లావణ్య మరియు కార్యలయ సిబ్బంది వీఆర్వో లు ఆయననుఅభినందించారు

# అటవీ వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత.

## అటవీ వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని సెక్షన్ ఆఫీసర్ రాణమ్మ తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ


## అనురాగ్ మీనా డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు సబ్ డీఎఫ్ ఓ



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 25:**శ్రీనివాస రెడ్డి , రేంజ్ ఆఫీసర్ ఎస్ ముర్తుజావలీ వారి ఆదేశాల మేరకు మండలంలోని రెడ్డిపల్లి, ఆర్ నాగులవరం, రుద్ర వరం, అప్పనపల్లి గ్రామాల్లో మంజు భార్గవి కళాజాత, ప్రతాప్, మ్యూజిక్ కళాకారుడు మరియు కార్తీక్ డప్పు కళాకారుడు నంద్యాల వారిచే మ్యాజిక్ షో ,జానపద గేయాల ద్వారా అటవీ సంరక్షణ , వన్యప్రాణుల సంరక్షణ, గురించి అవగాహన కార్యక్రమం నిర్వహి ంచామన్నారు. అడవిలోనికి ప్లాస్టిక్ తీసుకువెళ్లకూడదని , చెట్లను నరక వద్దని, అడవికి నిప్పు పెట్టవద్దని, అడవిలో మంటలు చెలరేగినప్పుడు గ్రామ ప్రజలు మరియు భక్తులు అటవీ అధికారులకు సహకరించాలని, అటవీ అధికారులు మరియు గ్రామ ప్రజలు మరియు భక్తులు అందరూ అడవులను అభివృద్ధి చేయటానికి మరియు అడవిలో ప్లాస్టిక్ నిర్మూలనకు అడవిలో మంటలను ఆర్పడానికి,గ్రామాలలోనికి వన్యప్రాణులు వస్తే ఆ విషయం అటవీ అధికారులకు తెలియజేయాలని మరియు అటవీ అధికారులకు సహకరించాలని , పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ సురేంద్ర గౌడ్, నాగేష్, మేస్త్రి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ చింపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

## వైఎస్ఆర్ సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ. దిద్దే శ్రీనివాస్.






**పాలకొల్లు/పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్. జనవరి 25.** పోడూరు మండలం లోని జగన్నాధపురం గ్రామంలో తన పుట్టినరోజు సందర్భంగా. తన అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని శనివారం రాత్రి కూటమి నాయకులు చింపేయడం జరిగిందని ఫ్లెక్సీ చింపిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ. దిద్దే శ్రీనివాస్ పోలీసులను కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం పోడూరు పోలీస్ స్టేషన్లో స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పిర్యాదు చేశారు. నా అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా కూటమి నాయకులు ఇలాంటి దుశ్చర్యకు పాల్పడటం దుర్మార్గమని ఆయన అన్నారు. స్థానిక వైసీపీ నాయకులు గుడాల చంటి. సుంకర సీతారాం. కర్రి వేణుబాబు. కోటవెంకటేశ్వరరావు. రాపాక శ్రీను.బోసు పాముల శ్రీను.తొత్తర మూడి వరప్రసాద్. చిర్ల వెంకయ్య. కొడమంచిలి మంగరాజు. పత్తుల బోస్. జుత్తిగ నాని. దిద్దే ఏడుకొండలు దిద్దే శ్రీను వెంట ఉన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన మాజీ ఎమ్మెల్యే వీరశివ!



**జనవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే వీరశివా రెడ్డి హాట్ టాపిక్ గా మారారు. ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ను కలిసిన కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి.సుమారు గంటపాటు ఏకాంతంగా కడప జిల్లా రాజకీయాలపై చర్చించారు. రాజకీయాల నుంచి తాను ఇంకా తప్పుకోలేదని త్వరలో ప్రజలతో మమేకమై అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటానని కమలాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించేందుకు సర్వ శక్తులు ఒడ్డుతానని మాజీ ఎమ్మెల్యే వీరశివ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ దేశాల ముందు భారత్ ను గర్వంగా నిలబెడుతున్నారని కొనియాడారు.

# ఐదో తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ నందు దరఖాస్తుల ఆహ్వానం.

## గురుకులం పాఠశాల ప్రిన్సిపల్ సుజాత .

**ముత్తుకూరు , జనవరి 25 ( ప్రజా జ్యోతి)** ముత్తుకూరు మండలంలో 2025– 2026 సంవత్సరానికి గాను ఐదో తరగతి ,జూనియర్ ఇంటర్మీడియట్ నందు ప్రవేశానికి విద్యార్థినిలు నుండి రాష్ట్ర ప్రభుత్వం ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సుజాత ఆదివారం తెలిపారు. ఫ్ట్రజూం'ఖజూస్త్రజూఎవ్.ఖజూఎటం౦.ఱఅ వెబ్ సైట్ లో విద్యార్థినిలు పూర్తి వివరాలు పంపాలన్నారు. ఐదవ తరగతిలో 80 సీట్లు ,జూనియర్ ఇంటర్మీడియట్ నందు ఎంపీసీ 40, బైపిసి 40 సీట్లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఎస్సీ 75శాతం , ఎస్ టి 6 శాతం, బీసీ–సీ 11శాతం , బిసి–5 శాతం, ఓసి మూడు శాతం సీట్లు కేటాయింపులు ఉన్నట్లు ప్రిన్సిపల్ సుజాత అన్నారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ఆన్ లైన్ నందు ఫోటో, ఆధార్, మొబైల్ నెంబర్, కుల ధ్రువీకరణ పత్రాలు వివరాలు పొందుపరచాలని ప్రిన్సిపాల్ తెలిపారు. వచ్చే నెల 19వ తేదీ లోపు దరఖాస్తులు పంపాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# మాడపూరు గ్రామంలో వైసీపీ నుండి 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

- తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్ జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్)** : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తున్నటువంటి నేపథ్యంలో ఆదివారం బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం మాడ పూర్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ నుండి 10 కుటుంబాలు అట్లూరు మండలం టిడిపి అధ్యక్షులు పాపదిపు మల్లికార్జున్ రెడ్డి, టిడిపి స్టేట్ ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పలువురికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, మాడపూర్ కు చెందిన కుప్పం పెద్ద సుబ్బారెడ్డి రమణారెడ్డి శేఖర్ రెడ్డి వెంకటసుబ్బారెడ్డి రమణారెడ్డి తోపాటు మరి కొందరు టిడిపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మద్దిక పుల్లారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, రెడ్డి చర్ల గంగాగిరి రాజు, స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ అండ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సింగం పల్లె శివయ్య స్వామి తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ఆధ్వర్యంలో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం




**జనవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటర్నింగ్ ఆఫీసర్ పి. వెంకటపతి, ప్రొద్దు టూరు తహసిల్దార్ వి. గంగయ్య, డిప్యూటీ తహసిల్దార్ అజయ్ బాబు తదితర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజానికి విశేష సేవలందించిన సీనియర్ సిటిజన్లను సన్మానించారు. అలాగే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించిన ఉత్తమ బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఓ) మరియు ఉత్తమ సూపర్వైజర్?లకు అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్.హెచ్.ఏ.ఐ. వెంకటపతి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని, ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం తహసిల్దార్ గంగయ్యఓటు భారతదేశ ప్రజాస్వామ్య పౌరసత్వానికి వెన్నెముక వంటిదని తెలిపారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతతో వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించే ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ తహసిల్దార్ కార్యాలయం నుంచి రాజీవ్ సర్కిల్ వరకు కొనసాగగా, కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా రాజుపాలెం తహసీల్దార్ అయిన జె. మనోహర్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో బెస్ట్ ఏరో గా రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ద్వారా అవార్డు తీసుకున్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా మరపట్ల సూర్యనారాయణమూర్తికి పురస్కారం.



**పోడూరు జనవరి 25 ప్రజాజ్యోతి న్యూస్** : డెబ్బై ఏడవ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆచంట మండలం, ఆచంట వేమవరం జడ్పీహెచ్ పాఠశాల (హై స్కూల్) లో లైబ్రేరియన్?గా విధులు నిర్వహిస్తున్న మరపట్ల సూర్యనారాయణమూర్తి (సూరిబాబు) ను ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు వరించింది. ఈ అవార్డును ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా నేడు అందుకోనున్నారు.గ్రంథాలయాన్ని కేవలం పుస్తకాల నిల్వగానే కాకుండా విద్యార్థుల మేధస్సు వికాసానికి దోహద పడే కేంద్రంగా తీర్చిదిద్దిన తీరు, పఠనాసక్తిని పెంపొందించేందుకు ఆయన చూపిన నిరంతర నిబద్ధత జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టిని ఆకర్షించింది. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరగడంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొంటూ ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సమాచారం.పాఠశాలలో ఏదైనా ఉపాధ్యాయుడు సెలవులో ఉన్న సందర్భాల్లో విద్యార్థుల చదువు అంతరాయం కాకుండా చూసేందుకు సంబంధిత సబ్జెక్టును కూడా స్వయంగా బోధిస్తూ, అవసరమైన విద్యాబుద్ధులు చెప్పడం మరపట్ల సూర్యనారాయణమూర్తి ప్రత్యేకతగా నిలుస్తోంది. లైబ్రేరియన్ హోదాను మించి తరగతి గదిలోనూ మార్గదర్శకుడిగా ఆయన నిర్వహిస్తున్న పాత్ర పాఠశాలలో ప్రత్యేక గుర్తింపును పొంది ంది.ఈ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఆయన సతీమణి మరపట్ల సబిత, కుమార్తెలు లావణ్య,చిన్న కుమార్తె ఐశ్వర్య (అమెరికా)తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ వర్గం హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నిశ్శబ్దంగా, నిరంతరంగా సాగిన కృషికే ఈ స్థాయి పురస్కారం దక్కిందని వారు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యాభివృద్ధికి బలమైన పునాదులు వేస్తూ, విద్యార్థుల భవిష్యత్తును వెలుగులతో నింపుతున్న మరపట్ల సూర్యనారాయణమూర్తికి లభించిన ఈ గౌరవం విద్యా రంగానికి గర్వకారణంగా నిలుస్తోంది.

# పెయింటింగ్ కార్మికుల మధ్య ఐక్యమత్యం ఉండాలి.



**ముత్తుకూరు, జనవరి 25 (ప్రజా జ్యోతి)** పెయింటింగ్ కార్మికుల మధ్య ఐకమత్యం ఉండాలని సిపిఐ పార్టీ నాయకులు సూచించారు . మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం పెయింటింగ్ కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సర్వేపల్లి నియోజకవర్గం కార్యదర్శి తుంగ ఏడుకొండలు, ఏఐటియుసి మండల కార్యదర్శి బూదురు కృష్ణమోహన్, సిపిఐ మండల కన్వీనర్ ముజీబ్ భాషలు హాజరై కార్మికుల సమస్యల పట్ల మాట్లాడారు. భవన నిర్మాణంలో కీలకమైన పెయింటింగ్ కార్మికులు ఐకమత్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పెయింటింగ్ కార్మికుల సంఘం నూతనఎన్నిక జరిగింది.

# అతిరథ మహారధుల సమక్షంలో కల్లూరి శకుంతలమ్మ ప్రమాణ స్వీకారం

## జిల్లా పార్లమెంట్ స్థాయి ఉపాధ్యాక్షురాలిగా శకుంతలమ్మ కు టిడిపి సముచిత స్థానం.

## భూమా నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి కల్లూరి శకుంతలమ్మ.

**శిరివెళ్ళ జనవరి 25 ప్రజా జ్యోతి న్యూస్:** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ టిడిపి నేత మాజీ సర్పంచ్ శేష ఓబులరెడ్డి సతీమణి కల్లూరి శకుంతలమ్మ ఆదివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో ప్రమాణ స్వీకారం అతిరథ మహారధుల సమక్షంలో జరిగింది. ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ, భార్గవ్ రామ్, మరియు జగత్ విఖ్యాత రెడ్డి సారథ్యంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలుగా తెలుగుదేశం పార్టీ తనకు పదవీ బాధ్యతలు అప్పగించిందని కల్లూరి శకుంతలమ్మ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు ప్రముఖుల హర్షద్వానాలు ఆనందోత్సవాల మధ్య శకుంతలమ్మ ప్రమాణస్వీకారం కార్యక్రమం అత్యంత వైభవంగా ఉత్సాహభరిత వాతావరనంలో కొనసాగిందన్నారు.ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తల అభివృద్ధి సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కార్యకర్తల హర్షద్వానాల మధ్య ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి ఎన్ఎండి ఫరూక్ మరియు ఎంఎల్ఏ నంద్యాల జిల్లా ప్రముఖ పార్టీ నేత గౌరు చరితారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎన్ఎండి ఫిరోజ్ నీటి సంఘం చైర్మన్ సురా రామ, నీటి సంఘం వైస్ చైర్మన్ బూసి రెడ్డి టిడిపి ఎస్సీ నేత మెట్ల భాస్కర్, కేడం సుబ్బారావు ఇతర పార్టీ ప్రముఖులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# రిపబ్లిక్ డే దృష్ట్యా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు!

## వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.




**జనవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** జనవరి 26వ తేది సోమవారం గణతంత్ర దినో త్సవం సంధర్భంగా " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ను " రద్దు చేస్తున్నట్లు వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయా సలతో జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు మీకోసం. ఎపి.జిఒవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా ఎస్.పి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్ రిహార్సల్స్ కార్యక్రమం




**జనవరి 25 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన పరేడ్ రిహార్సల్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి. రమణయ్య, ఆర్?.ఐ అడ్మిన్ శివరాముడు పాల్గొని పరేడ్?ను పరిశీలించారు. పరేడ్ నిర్వహణ, క్రమశిక్షణ, సమన్వయం అంశాలపై జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు సంతృప్తి వ్యక్తం చేస్తూ అవసరమైన సూచనలు చేశారు. అదేవిధంగా డాగ్ స్క్వాడ్ విన్యాసాలపై కూడా జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నాయకులు...!!







**జి.కొండూరు:(జనవరి 25,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు రెవెన్యూ డిపార్ట్మెంట్ నిర్వహించిన ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జి.కొండూరు తెదేపా నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఎన్నికల్లో ఎవరికి ప్రభావితం కాకుండా, రాజ్యాంగ విలువలు, మరియు , ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ఓటు హక్కును యువత మరియు అందరూ ఎలా వినియోగించుకోవాలో అని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి, ప్రశంస పత్రాలు, మరియు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలోమైలవరం మాజీ ఏఎంసీ చైర్మన్, ఉయ్యూరు వెంకట నరసింహారావు ,జి కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పజ్జూరు విజయ్ కుమార్ , రైతు ప్రధాన కార్యదర్శి, అంకెం సురేష్ , జి. కొండూరు మాజీ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), జి. కొండూరు ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ మరియు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మల్లెం కొండ స్వామిని దర్శించుకున్న. ఏపీఐఐసీ డైరెక్టర్. బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు.



**గోపవరం జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్)** : గోపవరం మండలం, బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ మల్లెంకొండ స్వామివారిని శివరాత్రి మహోత్సవ సందర్భంగా ఈరోజు బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ గారు మరియు స్టేట్ ఏపీ ఐఐ సి. డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి గారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు జిల్లా కోసం 22వ రోజు కొనసాగిన దీక్షలు






## ఎమ్మిగనూరు జిల్లా కావాలని సంపూర్ణ సంఘీభావం తెలిపిన మాజీ కాంగ్రెస్ మంత్రి మూలింటి మారెప్ప

**ఎమ్మిగనూరు జనవరి 25(ప్రజా జ్యోతి):** జిల్లా కోసం దాదాపు 22వ రోజు ఎమ్మిగనూరు ప్రధాన కూడలిలో దీక్షలో కొనసాగుతున్నాయి. మాజీ కాంగ్రెస్ మంత్రి మూలింటి మారెప్ప ఎమ్మిగనూరు జిల్లా సాధన జేఏసీ శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. ఆదోని కంటే ఎమ్మిగనూరు జిల్లా కావడానికి ఎక్కువ శాతం ఆస్కారం ఉన్నదని మారెప్ప తెలిపారు. నిన్నటి రోజున ఆదోని బంద్ ప్రభావం పెద్దగా కనిపించకపోవడం ప్రజలు సంపూర్ణంగా తిరస్కరించటం ఎమ్మిగనూరు జిల్లాకి లైన్ క్లియర్ అయినట్టేనని ఎమ్మిగనూరు జేఎసి నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ బంద్ వ్యతిరేకతతోనైనా అధికారులు మరియు అధికార పార్టీ నాయకులు ఎమ్మిగనూరు గురించి ఆలోచన చేయాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఆదోనిలో పరిశ్రమలున్న వాణిజ్య వ్యాపార సంస్థలు ఉన్న త్రాగడానికి నీరు లేకపోవడం మరియు ప్రభుత్వ భూములు లేకపోవడం ఆదోని జిల్లాకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని అన్ని అర్హతలు అన్ని భౌగోళిక పరిస్థితులు అనుకూలిస్తున్న ఎమ్మిగనూరు జిల్లాకు ప్రభుత్వం తప్పకుండా అంగీకరిస్తుందని జేఏసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేష్ రంగయ్య, చార్లెస్ చిన్న ప్రసాద్, రాజోలప్ప, గోవిందమ్మ, బతుకమ్మ,రాము, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ఎంతో విలువైనది. ఏపీ ఓ రామ తులసి

**చింతూరు జనవరి 25 ప్రజాజ్యోతి :** ప్రజాస్వామ్యం లో ఓటు ఎంతో విలువైనదని, 18 సం నిండిన ప్రతీవారు ఓటుహక్కు ను వినియోగించు కోవాలని ఏపీవో రామ తులసి పేర్కొన్నారు. చింతూరులో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎర్రం పేటలోని ఐటిడిఏ కార్యాలయం నుంచి చింతూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. సందర్భంగా ఏపీవో రామతులసి మాట్లాడుతూ ఓటు వేయటం కేవలం హక్కు మాత్రమే కాదని, అది ఒక బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం లో పాలకులను ఎన్నుకొనే అధికారం ప్రజలకు వుంటుందని, ఈ అధికారాన్ని ప్రసాదించే ఆయుధమే ఓటు అని, దేశ భవిష్యత్తు ను నిర్ణయించే ఓటు హక్కుపై ఓటర్లకు అవగాహన కల్పించటానికి జాతీయ ఓటర్ల దినోత్సవం దోహద పడుతుందని అన్నారు. భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25 న ఏర్పాటయిందని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 2011 నుండి ప్రతీ సంవత్సరం జనవరి 25 ను జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకోవాలని అప్పటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ






సమావేశాన్ని తాసిల్దార్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు గా నమోదు చేసుకొని విధిగా ఆ హక్కును విచక్షణతో వినియోగించుకోవాలని కోరారు. సరైన నాయకుడ్ని ఎన్నుకొంటేనే అభివృద్ధి సాధ్యమని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కు ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కాలేజ్ ఆవరణంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను సత్కరించారు. ఓటు హక్కు పై ఉన్న లోగో సర్టిఫికెట్లను బహుక రించారు. అనంతరం ఉపాధ్యాయులు, చింతూరు పౌరులు, విద్యార్థులు, తదితర రెవెన్యూ సిబ్బంది, 'ప్రజాస్వా మ్యం పై నిశ్చలమైన విశ్వాసం తో ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటును సరైన నాయకుడ్ని ఎన్నుకొ నేందుకు విధిగా ఉపయోగించుకుంటామని' ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ రత్నమాణిక్యం, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ఎమ్మార్వో సయ్యద్ హుస్సేన్, ఎండిఓ సుందం శ్రీనివాస దొర, సిఐ గోపాలకృష్ణ, ఎస్ఐ రమేష్, తదితర ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జమ్మలబండ మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి విరాళం


### లక్ష్మీ దేవాలయ నిర్మాణానికి బలమైన తోడ్పాటు



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 25: మడకశిర ఇంచార్జ్ :** గుడిబండ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న శ్రీ లక్ష్మీ దేవాలయానికి జమ్మలబండ మాజీ సర్పంచ్ శ్రీనాథ్ మూర్తి దాదాపు రూ.50,000 విలువైన రెండు టిప్పర్ల 20 ఎంఎం కంకరను విరాళంగా అంద´జేశారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన ముఖ్యమైన నిర్మాణ సామగ్రిని స్వయంగా సమకూర్చి అందించడం పట్ల ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఈ నాగరాజు, మాజీ ఎంపీపీ ఎల్కే నరసింహప్ప, శ్రీరామప్ప, మీసేవ హనుమంతరాయుడు, పిఎన్ మంజునాథ్, గుడ్డదహళ్ళి నాగరాజు, గంగాధర్, యజమాని తిప్పేస్వామి, శివకుమార్ మరియు లక్ష్మీ ఆలయ గుడికట్టు అన్నదమ్ములు బాంధవులు కలిసి శ్రీనాథ్ మూర్తి ని ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే, ఆలయ నిర్మాణానికి మరింత మద్దతు అందించాలని భక్తులకు, గ్రామస్తులకు కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని వారు ఆకాంక్షించారు.

# వీరభద్రేశ్వర ఆలయంలో అగ్నిగుండం వేడుక

### రాష్ట్ర నేతలతో రథసప్తమి పూజా కార్యక్రమం



**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 25: మడకశిర ఇన్చార్జ్ :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మడకశిర పట్టణంలోని శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో అగ్నిగుండం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అగ్నిగుండంలో నడిచి భక్తి పరాకాష్ఠను చాటిన తిప్పేస్వామి, అనంతరం భక్తులతో కలిసి ఆలయ పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలలో ధైర్యాన్ని, విశ్వాసాన్ని పెంపొందిస్తాయి," అని పేర్కొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఇతర నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగింది. స్థానికంగా ఈ కార్యక్రమం విశేషంగా ఆకర్షణగా నిలిచింది.

# మడకశిర మండలంలో ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం



**మడకశిర , (ప్రజా జ్యోతి) జనవరి 25: మడకశిర ఇంచార్జ్:** మడకశిర మండలం మెళవాయి పంచాయతీ పరిధిలోని జక్కేపల్లి మరియు గుడ్డంపల్లి గ్రామాలలో జనవరి 25న ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగ వక్కలీగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ, గ్రామ అభివృద్ధికి పట్టాల పంపిణీ ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థుల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, డీలర్ నర్సిగౌడ్, లక్ష్మీ నరసప్ప, భాస్కర్, రంగధామ, హనుమంత్ రాయుడు, నర్సగౌడ్, శివన్న, శివమాలప్ప తదితరులు పాల్గొన్నారు. టిడిపి నాయకులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, గ్రామస్తులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం గ్రామస్థులలో ఆనందాన్ని కలిగించింది. పట్టాల పంపిణీ ద్వారా వారికి భద్రతా భావన కలుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# రాళ్లపల్లిలో ఎన్విడి వేడుకలు ఘనంగా

### తహశీల్దార్ గుడిబండ ముఖ్య అతిథిగా హాజరు




**మడకశిర, జనవరి 25 (ప్రజా జ్యోతి): మడకశిర ఇన్చార్జ్ :** గుడిబండ మండలంలోని రాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాఠశాలలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం (ఎన్?విడి) వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. పిఎస్ నెం.66 పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించినారు, ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ–"ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ఉన్న అత్యంత విలువైన హక్కు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను నిర్వర్తించాలి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గ్రామస్థులు, యువత, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఓటర్ల నమోదు, ఓటు హక్కుపై అవగాహన, యువ ఓటర్ల ప్రోత్సాహం వంటి అంశాలపై అధికారులు వివరించారు. నినాదాలతో ర్యాలీ నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ సందర్భంగా ఓటర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల సిబ్బంది, గ్రామ అధికారులు అభినందనీయులు. తెలిపారు

# శోభయాత్ర భాణసంచా ఘటనలో చనిపోయిన సెక్యూరిటీ గార్డు కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలి

### సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్

**బ్రహ్మంగారిమఠం – ప్రజా జ్యోతి జనవరి 25 :** కడప నగరంలో నిర్వహించిన శ్రీరాముని శోభయాత్ర సందర్భంగా బాణ సంచా ఘటనలో ప్రమాదవశాత్తు మరణించిన సెక్యూరిటీ గార్డు హరి కుటుంబానికి కోటిరూపాయల సాయం చేసి అతని కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం బ్రహ్మంగారిమఠం మండలం కేంద్రంలోని సుందరయ్య భవనంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం కడప పట్టణంలో శ్రీరాముని శోభాయాత్ర కార్యక్రమాన్ని



నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఏడు రోడ్ల సెంటర్లో బాణాసంచా కాలుస్తుండగా అక్కడే పనిచేస్తున్నా సెక్యూరిటీ గార్డ్ హరి ప్రమాదానికి గురి కావడం రిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ నిన్నటి రాత్రి అతను మరణించడం అత్యంత బాధాకరమైన విషయం అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ పెద్ద చనిపోవడంతో అతని కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అతనికి భార్య, ఐదు సంవత్సరాల బాలుడు వున్నాడని అతని కుటుంబం అత్యంత నిరుపేద కుటుంబమని అతని కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది శోభాయాత్ర నిర్వాహకులదని వారన్నారు. నిర్వాహకులు కల్పించుకొని అతని కుటుంబానికి కోటి రూపాయల సాయశీ అలాగే అతని భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఏర్పాటు చేసేలా జోక్యం చేసుకుని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. జరిగిన సంఘటన పై విచారణ జరిపి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సానా గోవింద్, ఎర్రంపల్లి అజయ్ లు పాల్గొన్నారు.

# అంతులేని అభిమానం!.. ఇది కధా అభిమానం అంటే!..




**వి.ఆర్.పురం,జనవరి25(ప్రజాజ్యోతి)**అంతులేని అభిమానం మేము పవన్ కళ్యాణ్ తాలూకా !ఇది కధా అభిమానం అంటే!తెలంగాణ రాష్ట్ర బస్,నిజం చెప్పాలంటే అభిమానానికి ఎల్లలు లేవు,ఇది ఎక్కడో కాదు మన వి.ఆర్.పురంలో ఆదివారం పాపికొండల టూరిజం కోసం వచ్చారు.ఆబస్ లో వరంగల్ స్టూడెంట్స్ విహార యాత్రకు వచ్చారు.వరరామచంద్రాపురం, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,బస్ యజమాని అనుమతితో ఫొటో దిగాడు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ,రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,కి అభిమానులు ఉన్నారని,సమయం వచ్చినప్పుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,కోసం నీరాజనాలు అందిస్తారని ఆయన ఆత్మవిశ్వాసంతో చెప్పారు.పవన్ కళ్యాణ్ అంటే ప్రాణం మని ఆయన వివరించారు. పవన్ కళ్యాణ్,కోసం రాజకీయాల్లోకి వచ్చానని,నా జీవితాంతం జనసేన పార్టీ కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# వీరశైవ లింగాయతి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన వై రుద్ర గౌడ్



**ఎమ్మిగనూరు జనవరి 25(ప్రజా జ్యోతి ):** పట్టణంలో వీరశైవ లింగాయతి నూతన సంవత్సర క్యాలెండర్ ను మాజీ వీరశైవ లింగాయతి కార్పొరేషన్ చైర్మన్ వై రుద్ర గౌడ్,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వై పురుషోత్తం గౌడ్, బి కే నాగరాజు గౌడ్ మరియు వీరశైవ జంగమ మహేశ్వర్లు ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరణ జరిగినది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగరాజు గౌడు, టీచర్ ఈరన్న, టీచర్ గులప్ప, ఆలే ఈరన్న, పరమేశప్ప, నాగన్న గౌడు, మౌర్యం రాజు, హరి, ఎర్రకోట ముత్తన్న, నందవరం ఆదెన్న, కార్యదర్శి అడ్వకేట్ మల్లికార్జున, కోటేకల్ దేవేంద్రప్ప, టీచర్ శివ ప్రసాద్, పెద్ద కడుబూరు పంపాపతి స్వామి, రఘు, ఇంద్రసేనారెడ్డి, ఆల్వి చంద్ర శేఖర్ మరియు వీరశైవ లింగాయతులు జంగమహేశ్వర్లు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలిగా శుభాకాంక్షలు తెలిపిన మన్నె సుబ్బారెడ్డి



**డోన్ ప్రజా జ్యోతి :** నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేసినటువంటి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితమ్మ ని వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి.

# చెన్నంపల్లి చెరువు తూముకు విముక్తి"



**బద్వేల్ జనవరి 25 (ప్రజా జ్యోతి న్యూస్) :** కడప జిల్లా బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి చెన్నంపల్లి చెరువు నుండి తూముల గుండా చెముదూరు, చిన్న కేశంపల్లి, పెద్ద కేశంపల్లి, బయన పల్లి కి వెళ్లే కాలువలకు నీరు నిలిచిపోవడం వల్ల రైతులకు పంట సాగుకు నీరు ఇబ్బందిగా మారడంతో గత రెండు నెలల నుండి అధికారుల దృష్టికి తీసుకొనివెల్లగా వారు ఈ సమస్యపై అనేక విధాలుగా ప్రయత్నించగా అది ఫలించకపోవడంతో కొంతమంది రైతులు కలిసి వాలంటరీ విభాగ అధ్యక్షుడు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని కలిసి ఈ సమస్యను వారి దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే వారు స్పందించి ఆదివారం నాడు గ్రామ రైతులు మరియు కొన్ని యంత్రాల ద్వారా అక్కడ తూములకు అడ్డంగా ఉన్న మట్టిని మరియు రాళ్ళను తొలగించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీరు పోవుటకు సజావుగా ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి రైతులు మరియు గ్రామప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నకేశం పల్లెకు చెందిన టిడిపి నాయకుడు గాజులపల్లి జయరాం రెడ్డి, చింతల చెరువు సర్పంచ్ వేణు పద్మావతి, ఉప సర్పంచ్ రవి కుమార్ రెడ్డి, పొన్న సుబ్బయ్య, మీసాల మల్లికార్జున, మదూరు సునీత్ , శీలం వంశి. గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా గా మాట్లాడే హక్కు వైసీపీకి లేదు .



**పెద్దకడబూరు జనవరి 25( ప్రజా జ్యోతి ) :** ఆదోని జిల్లా ఇచ్చేది గాని, తెచ్చేది గాని కూటమి ప్రభుత్వమే. మేము ఆదోని జిల్లాకు వ్యతిరేకం కాదు, మేం మనస్ఫూర్తిగా ఆదోని జిల్లా కావాలని కోరుకుంటున్నాము. కానీ ఆదోని జిల్లా గురించి మాట్లాడే అర్హత వైసిపి వాళ్లకు లేదు. ఎందుకంటే వైసిపి అధికారంలో ఉండి 26 జిల్లాలు చేసేటప్పుడు మాట్లాడకుండా ఉండి. కేవలం వాళ్ళ మంత్రి పదవుల కోసం,సొంత వ్యవహారాల కోసం,సిద్ధమంటూ జిల్లా కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా, ఇప్పుడు జిల్లా కావలి అని అడగడం చాలా విడ్డూరంగా ఉంది. వీరికి చిత్తశుద్ధి ఉంటే అప్పుడే అడిగె వాళ్ళు,కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారు. ఆదోని ప్రాంత ప్రజలు వీరి మాయ మాటలు నమ్మే పరిస్థితుల్లో ఆదోని ప్రాంత ప్రజలు లేరు.మేము తప్పక ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాము ఆదోని జిల్లా సాధిద్దాం.....నరవ రమాకాంత రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి.

## మానవత్వాన్ని చాటుకున్న టౌన్ సీఐ.హరినాథ్.

తప్పిపోయిన బంగారాన్ని వెనక్కి తేవడంలో కృషి చేసిన లింగరాజు,మోహన్ కృష్ణ.

పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.పి.జగదీష్.



**కళ్యాణదుర్గం : జనవరి 25,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కళ్యాణదుర్గం పట్టణంలో మారెంపల్లికి చెందిన హుస్సేన్ బంధువు మాస్రూర్ అనే వ్యక్తి ఈ నెల 19.01. 2026 వ తేదీన తన సొంత ఊరు అయినటువంటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మొరదాబాద్ కు వెళ్లేందుకు కళ్యాణదుర్గంలో కడపకు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కినాడు,అదే బస్సులో అనంతపురం బస్టాండులో కడప టౌన్ కు చెందిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి కూడా తన లగేజ్ తో పాటు బస్సు ఎక్కినాడు.మస్రుర్ ట్రైన్ లో వెళ్లేందుకు తాడిపత్రిలో లగేజ్ తో పాటు దిగుతూ పొరపాటున సంతోష్ కుమార్ బ్యాగ్ తీసుకుని దిగి వెళ్ళిపోయాడు.బస్సు తాడిపత్రి దాటిన తర్వాత తన బ్యాగు కనిపించలేదని అందులో తనకు సంబంధించి 3.5 తులాల బంగారం ఉందని సంతోష్ కుమార్ డ్రైవర్ కు తెలుపగా డ్రైవర్ సదరు మాస్రూర్ కళ్యాణదుర్గంలో ఎక్కినాడు అని తెలపగా,సంతోష్ కుమార్ కళ్యాణదుర్గం టౌన్ సిఐ హరినాథ్ కు జరిగిన విషయం గురించి ఫిర్యాదు చేయగా,అప్రమత్తమైన సీఐ హరినాథ్ తన సిబ్బందితో కలసి సీసీ కెమెరాలను పరిశీలించి,మొరదాబాద్ లో ఉన్న మస్రూర్ ఆచూకీ కనుక్కొని సదరు బ్యాగ్ లో ఉన్న సంతోష్ కుమార్ కు చెందిన 3.5 తులాల బంగారును మరియు ఇతర వస్తువులను వెనక్కి తెప్పించి బాధితులకు అందజేయడం జరిగింది.తప్పిపోయిన బంగారంను వెనక్కి తెప్పించడంలో కృషి చేసిన సిబ్బంది లింగరాజు,మోహన్ కృష్ణను జిల్లా ఎస్పీ జగదీశ్ అభినందించారు.

## ఆదోని జిల్లా సాధన కై చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు విరామం ప్రకటించిన ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు




**ఎమ్మిగనూరు జనవరి 25(ప్రజా జ్యోతి ):** ఆదోని జిల్లాకై చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు తాత్కాలిక విరామం ప్రకటిస్తున్నట్లు ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు కమల గణేష్, శేఖర్ నాయుడు, ఉదయ్, రంగన్న,కాజా , ఆఫ్రిద్, రఘు, బతకన్న,సత్యనారాయణ రెడ్డి,పత్రికా విలేకరుల సమావేశం లో తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతాలలో విద్యా ,వైద్యం, త్రాగు, తాగునీరు ,పెండింగ్ ప్రాజెక్టులు, పరిశ్రమలు ,వలసల నివారణ, పశ్చిమ ప్రాంత అభివృద్ధి కొరకు ఆదోని జిల్లా కావాలని ,ఆదోని జిల్లా సాధనకై 48 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసి ఆదోని జిల్లాగా ప్రకటించాలని 24 న బందు ప్రకటించడం జరిగిందని , ఈ బందుకు ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రజలు, వ్యాపార వర్గాలు, విద్యార్థి యువజన, ప్రజాసంఘాలు ,పోలీస్ వారు, ఉద్యోగులు స్వచ్ఛందంగా బందుకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఆదోని నీ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమాలు ఆపే ప్రసక్తి లేదని ,త్వరలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బాలరాజు, నరసన్న, అమరేష్,ఎల్లప్ప, ప్రసాద్, నీలకంఠప్ప, తదితరులు పాల్గొన్నారు.

## తుపాకీ నుంచి వచ్చే బుల్లెట్ కంటే, ఓటు ద్వారా వేసే బ్యాలెట్ అత్యంత శక్తివంతమైనది.

ఓటు కేవలం హక్కు మాత్రమే కాదు, అది మన బాధ్యత.

ప్రజాస్వామ్య వ్యవస్థలో మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి.

బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనదని పింగుల మధు చాటిచెప్పాలి.



**ప్రజాజ్యోతి -- టీ. నర్సాపురం (జనవరి 25) :** “బుల్లెట్ కంటే బ్యాలెట్ అత్యంత శక్తివంతమైనది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి ఓటు హక్కే అసలైన ఆయుధం,” అని ‘మేము సైతం’ మిత్ర బృందం సభ్యులు పింగుల మధు పేర్కొన్నారు. ఆదివారం ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం, గండిగూడెం గ్రామంలో నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

మార్పుకు ఓటే మార్గం: దేశ భవిష్యత్తును నిర్ణయించే అధికారం ఓటరు చేతిలోనే ఉందని, తుపాకీ బుల్లెట్ కంటే ఓటుకు ఎక్కువ బలం ఉందని ఆయన స్పష్టం చేశారు.

? 1950లో భారత ఎన్నికల కమిషన్ ఏర్పడిన సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రతి ఏటా జనవరి 25న ఈ వేడుకను జరుపుకుంటామని గుర్తు చేశారు.

బాధ్యతాయుత ఓటు: కుల, మత, ప్రాంతీయ భేదాలకు తావులేకుండా, రాజకీయ అవగాహనతో ప్రతి పౌరుడు తన బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటర్లే అసలైన కీలక శక్తి అని ఆయన కొనియాడారు.?ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారుకొరివి శేషారావు గ్రామ పెద్దలుప్రగడ భద్రం నాయుడు?పాకనాటి వెంకటేశ్వరరావుపొదిల రాంబాబుపేరు బోయిన పెంటారావుబడుగు వెంకటేశ్వరరావు, ఓడ కోనయ్య, ఉలాస వెంకటేశ్వరరావు, నరదల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో వీరభద్రాచారి ఆధ్వర్యంలో అనంతగిరి మండల రెవిన్యూ కార్యాలయం వద్ద ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం.

పాల్గొన్న ప్రజాప్రతినిధులు.ప్రజలు యువకులు. విద్యార్థులు. విద్యార్థినిలు.

**అనంతగిరి మండలం. జనవరి 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఆదివారం నాడు అనంతగిరి మండల రెవెన్యూ అధికారి వీరభద్రాచారి ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎం.పీ.పీ తడబారికి మెతుల. అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టం మురళి. అనంతగిరి మండల జడ్పిటిసి గంగరాజు. అనంతగిరి మండల వైయస్సార్ పార్టీ శెట్టి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంయొక్క భవిష్యత్.ప్రజాస్వామ్యాన్ని. అభివృద్ధిని కాపాడాలన్న మంచి నాయకుడిని ఎన్నుకోవాలిఅన్న.అది యువకుల చేతుల్లోనే ఉందని అదే ఓటు ఆయుధమని ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకుంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వరమవుతామని జనసేన పార్టీ అధ్యక్షుడు చిట్టెంమురళి జడ్పిటిసిగంగరాజు యువతకు సూచించారు. మీ ఓటు మీ హక్కు, ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోండి. ఓటు విలువను తెలుసుకోండి. డబ్బుకు. మద్యం కు బానిసలు



అయితే మన ఓటును మనం దుర్వినియోగం చేసుకున్నట్లే అని దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా ఎం.పీ.పీ మాట్లాడుతూ 18. సంవత్సరాలు నిండిన యువకులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని. విజ్ఞతతో ఓటు వేసి విజ్ఞులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా 10.నుండి 11.సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న పూర్వపు ఓటర్లు పాంగి చంద్రన్న. సమరెడ్డి గురువులు. గమ్మెల గాసి లను సాల్వాలు కప్పి నాయకులు సన్మానించారు. జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థిని. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా పోటీలో గెలుపొందిన విజేతలు జూనియర్ కళాశాల విద్యార్థులు మొదటి బహుమతి పి.బి వినయ్. రెండవ బహుమతి చివేరి బుజ్జిబాబు. మూడవ బహుమతి అప్పలస్వామి. అదేవిధంగా బాలికల విభాగం గర్ల్స్ టు విద్యార్థినిలు మొదటి బహుమతి జి సమీరా. రెండవ బహుమతి ఎస్ లావణ్య మూడవ బహుమతి. సిహెచ్ జ్యోతిల కు జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి. మండల జడ్పిటిసి గంగరాజు చేతుల మీదుగా విలువైన సర్టిఫికెట్లు ప్రోత్సకాలు అందజేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ అధ్యక్షతన అధికారులు. వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు. యువకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మార్వో కార్యాలయం నుండి అనంతగిరి ప్రధాన రహదారి వరకుఓటర్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించి ఓటు విలువ తెలుసుకోండి. ప్రజా సామ్యాన్ని కాపాడండి అంటూ అనేక నినాదాలు చేసి ఓటు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం ఎమ్మార్వో వీరభద్రాచారి. డిప్యూటీ తాసిల్దార్ మాణిక్యం ఇతర అధికారులు సహకారంతో విజయవంతమైంది

## వివేకానంద డిగ్రీ కళాశాలలో గురుశిష్యుల ఆత్మీయ కలయిక.

జ్ఞాపకాల పల్లకిలో పూర్వ విద్యార్థుల సందడి.

**కళ్యాణదుర్గం : జనవరి 25,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కళ్యాణదుర్గంలో పట్టణంలో పదేళ్ల నాటి తీపి జ్ఞాపకాలు,స్నేహ మాధుర్యం మరోసారి కళాశాల ప్రాంగణంలో చిగురించాయి.పట్టణంలోని స్థానిక స్వామి వివేకానంద డిగ్రీ కళాశాలలో 2011–2014 విద్యా సంవత్సరంలో చదువుకున్న బీకాం కంప్యూటర్స్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నేడు అత్యంత ఉత్సాహంగా జరిగింది. గురుశిష్యుల ఆత్మీయ కలయిక ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ వెంకటేష్ గారు,ప్రిన్సిపాల్ రామలింగప్ప గారు మరియు అధ్యాపక బృందం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి,వారి ఆశీస్సు



లు తీసుకున్నారు.ఒకప్పటి అల్లరి జ్ఞాపకాలను,కళాశాల రోజులలోని మధుర క్షణాలను విద్యార్థులు తమ అధ్యాపకులతో పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.వేడుకగా సాగిన కార్యక్రమం,విద్యార్థిని విద్యార్థులందరూ ఒకచోట చేరి తమ వృత్తిగత,వ్యక్తిగత అనుభవాలను చర్చించుకున్నారు.కార్యక్రమం చివరలో విద్యార్థులు పాటలు,డాన్సులతో సందడి చేస్తూ పాత రోజులను గుర్తుచేసుకుని ఎంతో సంతోషంగా గడిపారు.దశాబ్దం తర్వాత మళ్ళీ కలుసుకోవడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ,ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమంలో తలారి చరణ్,పశువుల సునీల్,శ్రీనివాసులు ,ప్రకాష్, అనిల్,రాజేష్,అల్లావలి,గణేష్,సాయి కృష్ణ,వంశీకృష్ణ, నవీన్, శ్యాం కుమార్,రమ్య,నీలిమ,నందిని, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ కార్యాలయ ప్రారంభోత్సవం



**కడప ప్రజాజ్యోతి జనవరి 25 :** ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ కార్యాలయాన్ని అధ్యక్షుడు పైయింటి సునీల్ కుమార్, జనరల్ సెక్రటరీ ఎదురూరు బాబు ఆధ్వర్యంలో ఆర్.ఎన్. రాజా గారు (రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ సంక్షేమ సంఘం) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా గాలి చంద్ర (సీపీఐ జిల్లా కార్యదర్శి) పాల్గొన్నారు.ఈ ఫౌండేషన్ గత చాలాకాలంగా 9 మంది ఫ్రెండ్స్ కలిసి చేపడుతున్న సేవా కార్యక్రమాలకు అధికారిక రూపం కల్పించడం పట్ల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.“గొప్ప స్థాయి సంపాదించడం కంటే కొంచెం సహాయం చేసే గుణం ఉంటే చాలు” అనే నినాదంతో ఈ ఫౌండేషన్?ను స్థాపించినట్లు తెలిపారు.ఫ్రెండ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ద్వారానిరుపేదలు, నిస్సహాయులకు సహాయంనిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు నిరుద్యోగ యువత మరియు మహిళలకు ఉపాధి అవకాశాలుచైతన్య సదస్సులుఅన్నదాన కార్యక్రమాలుప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన సదస్సులునిర్వహించనున్నట్లు వెల్లడించారు.అలాగే ప్రతి గ్రామంలో అంబేద్కర్ విద్యా కేంద్రాలు ఏర్పాటు చేసి,6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ ట్యూషన్ సెంటర

## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



**కనిగిరి జనవరి 25 ప్రజాజ్యోతి :** కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రతి పౌరుడి హక్కులను గౌరవించే గణతంత్ర రాజ్యాంగ ఏర్పడిందని,పరాయి పాలకుల చేత ఎన్నో ఆటుపోటులు అనుభవిస్తూ యావత్ భారత దేశ ప్రజలు బానిస దాస్య శ్రుంఖలాల కింద నలుగుతున్న తరుణంలో ఎందరో మహనీయులు, అమరవీరుల త్యాగ ఫలితంగా స్వాతంత్రాన్ని సంపాదించుకొని భారతదేశం గణతంత్ర దేశంగా ఈరోజు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని దారపనేని పేర్కొన్నారు. భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని, నాగరికతను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిందని అటువంటి గణతంత్రాన్ని భారతదేశ ప్రజలందరూ ఒక పండుగలా జరుపుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని తెలియజేశారు.

## పిఠాపురం మండలం రాపర్తిలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**కాకినాడ జనవరి 25 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహోత్సవాల్లో సుధీర్ రాజు ఆహ్వానం మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సీపీ నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, కల్యాణ ఘట్టాన్ని తిలకించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అభివృద్ధి, గ్రామ సంక్షేమానికి సంబంధించిన అంశాలపై నిర్వాహకులతో చర్చించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో సద్భావన, ఐక్యతను పెంపొందిస్తాయని ముదునూరి తెలిపారు.ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబ, పోకనాటి వెంకటేశ్వరరావు, ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మడకశిరలో సమన్వయకర్త ఈర లక్కప్పకు ఘన సత్కారం



**మడకశిర,( ప్రజా జ్యోతి)జనవరి 25: మడకశిర ఇన్చార్జ్ :** మడకశిర సమన్వయకర్త ఈర లక్కప్పని నూతనంగా ఎన్నికైన జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీల్కంఠాపురం తిప్పేస్వామి, రాష్ట్ర పంచాయతీ విభాగ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, మడకశిర ఎంపీపీ సత్యనారాయణ, కల్లుమర్రి మాజీ సర్పంచ్ శ్రీరాములు, తాలూకా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు నరసింహ, పట్టణ కార్యదర్శి బాలకృష్ణ, సోషల్ మీడియా కోకన్వీనర్ ధను, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు ఎస్. బాబు, నరేష్ రెడ్డి, హారే సముద్రం సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.అలాగే చందాకచర్ల ఫీల్డ్ అసిస్టెంట్ రవి, చందచర్ల ఒకటో వార్డు మెంబెర్ మంజునాథ్, రెండో వార్డు రమేష్, దివాకర్ రెడ్డి, గంగులవాయి పాళ్యం పంచాయతీ అధ్యక్షులు చాంద్ భాషా, నీలకంఠాపురం పూల నరసింహమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈర లక్కప్పకి ఘనంగా సత్కారం అందజేశారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలి

**ఓటుతో మంచి నాయకుణ్ని ఎన్నుకునే అవకాశం యువతకు ఉంది**

**యువతే దేశానికి వెన్నెముక**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ**

**బాపట్ల జనవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ప్రజాస్వామ్యంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పిలుపునిచ్చారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక కలెక్టరేట్?లోని పీజీఆర్?ఎస్ హాల్?లో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించగా, వై జంక్షన్ బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ ముందుండి నడిచి యువతను ప్రోత్సహించారు. నా దేశం -- నా ఓటు అంటూ యువత నినాదాలు చేశారు. ఓటు హక్కు ఎంతో విలువైనదని కలెక్టర్ తెలిపారు. ఓటు ద్వారా మంచి నాయకుడిని, మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందని, తద్వారా మంచి సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావచ్చున్నారు. 1950 జనవరి 25న భారత ఎన్నికల కమిషన్ ఏర్పాటు కావడంతో ప్రజాస్వామ్యానికి బలమైన పునాది పడిందని గుర్తు చేశారు. యువతే దేశానికి వెన్నెముక అని పేర్కొన్న కలెక్టర్, 18 ఏళు నిండగానే ఓటరుగా నమోదు కావాలని సూచించారు. తనకు ఇంటర్మీడియట్ పూర్తైన వెంటనే ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్న అనుభవాన్ని ఈ సందర్భంగా వివరించారు. యువతీ యువకులు ఓటు హక్కుపై అవగాహన పెంచుకొని ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సోమవారం పోలీస్ కవాతు మైదానంలో నిర్వహించే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా ప్రజలందరూ హాజరుకావాలని ఆయన కోరారు. అనంతరం ఓటర్ నమోదు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రెవెన్యూ అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో జి. గంగాధర్ గౌడ్, ఆర్డీఓ పి. గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# గణపవరం వాలీబాల్ టోర్నమెంట్‌లో వెదులపల్లి కొత్తపాలెం జట్టు విజయం



**బాపట్ల జనవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం గణపవరం గ్రామంలో శ్రీ సాయి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్?లో వెదులపల్లి కొత్తపాలెం ఫ్రెండ్స్ సర్కిల్ జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. మొదటి బహుమతిగా 10,116 నగదును బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ అందజేశారు. రెండో బహుమతిగా ?5,116 నగదును గణపవరం టీడీపీ గ్రామ అధ్యక్షులు గూడూరి విష్ణు ప్రసాద్ విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా మండల అధ్యక్షురాలు ఇనగంటి సునీత, కర్లపాలెం మండల అధ్యక్షుడు మరియు మార్కెట్ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల మండల అధ్యక్షుడు దాసరి ఏసుబాబు, కారుమూరి ఆంజనేష్, పెద్దమల్లు గంగరాజు, ఇమడబతిని వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కవాతు రిహార్సల్స్‌లో మెరిసిన క్రమశిక్షణ

**-- పరిశీలించిన జిల్లా ఎస్పీ**

**77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు బాపట్ల పోలీస్ పరేడ్ గ్రౌండ్ సిద్ధం...**

**కవాతు రిహార్సల్స్?లో మెరిసిన క్రమశిక్షణ...**

**ప్రత్యేక ఆకర్షణగా పోలీస్ జాగిలాల విన్యాసాలు**

**బాపట్ల జనవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** జిల్లాలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నేపథ్యంలో బాపట్ల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్?లో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ కవాతు రిహార్సల్స్?ను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ నిశితంగా పరిశీలించారు. కవాతు ప్రదర్శన క్రమశిక్షణతో సాగుతుండగా, పోలీస్ జాగిలాల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జనవరి 26న నిర్వహించనున్న పరేడ్?కు సంబంధించి, ఆదివారం జరిగిన రిహార్సల్స్?కు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎస్పీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం పరేడ్ కమాండర్‌గా వ్యవహరించిన అడ్మిన్ ఆర్.ఐ. మౌలుద్దీన్ గౌరవ వందనం సమర్పించి, కవాతు పరిశీలనకు ఆహ్వానించారు.
పరేడ్ పరిశీలన వాహనంలో బలగాలను తనిఖీ చేసిన ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్.సి.సి విద్యార్థులు నిర్వహించిన మార్చింగ్‌ను ప్రశంసించారు. బేస్ లైన్ వద్దకు చేరుకున్న కవాతు క్రమశిక్షణతో సాగిందన్నారు. అనంతరం వేదిక వద్దకు చేరుకున్న ఎస్పీ పోలీస్ బలగాలకు సూచనలు చేశారు. ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో,'షాడో', చెర్రీ అనే పోలీస్ జాగిలాలు చేసిన విన్యాసాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చెర్రీ జాగిలం అతిథికి గౌరవ వందనం చేసి పుష్పగుచ్ఛం అందించడం ప్రత్యే క ఆకర్షణగా నిలిచింది. షాడో జాగిలం వాసన ఆధారంగా వస్తువులను గుర్తించడం, ఫైర్ జంప్ విన్యాసాలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ అవుట్ పాటిస్తూ స్వీయ క్రమశిక్షణతో కవాతులో పాల్గొనాలని సూచించారు. జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కవాతు మరింత ఉత్సాహంగా, అద్భుతంగా ఉండాలని ఆకాంక్షించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. కవాతు అనంతరం నిర్వహించే శకటాల ప్రదర్శనలో ఒక శకటానికి మరొక శకటానికి మధ్య నిర్ణీత దూరం ఉండేలా చూడాలన్నారు. ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ జి. నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ. మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్.ఐ శ్రీకాంత్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.



# "ఓటు అనేది కేవలం ఒక కాగితం మీద ముద్ర కాదు, అది ప్రజాస్వామ్య సౌధానికి అసలైన పునాది

**-ఎమ్మార్వో ఉదయ్ నాయక్.**




**జనవరి..25( ప్రజాజ్యోతి / జీలుగుమిల్లి ) :** ఏలూరు జిల్లా పోలవరం నియోజవర్గం జీలుగుమిల్లి మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్వో ఉదయ నాయక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఓటుకు ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ (ఎమ్మార్వో) ఉదయ్ నాయక్ పిలుపునిచ్చారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఎన్ వి డి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
సేవలకు గుర్తింపు: క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా రూపకల్పనలో నిరంతరం శ్రమిస్తున్న బీఎల్వోల సేవలను ఎమ్మార్వో ప్రత్యేకంగా కొనియాడారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఈ సందర్భంగా అవార్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.
ఓటు హక్కు ఆవశ్యకతపై విద్యార్థులకు నిర్వహించిన కంపోజిషన్ రైటింగ్ (వ్యాసరచన) పోటీల్లో ప్రథమ స్థాన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థుల ఆలోచనా దృక్పథాన్ని, వారి రచనల్లోని సృజనాత్మకతను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.
చైతన్య సదస్సు: కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "నేటి విద్యార్థులే రేపటి ఓటర్లని, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని" సూచించారు."ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడమే కాకుండా, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలి."--- ఉదయ్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేయించడంతో కార్యక్రమం ముగిసింది.

# ఏలూరు జిల్లాలో 'పులి' కలకలం బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం మండలాల్లో పెద్దపులి సంచారం






**జనవరి 25.. ( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** మన్యంలో పెద్దపులి సంచారం స్థానిక గ్రామస్థులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ముఖ్యంగా బుట్టాయిగూడెం మరియు కొయ్యలగూడెం మండలాల్లో పులి కదలికలు స్పష్టంగా కనిపిస్తుండటంతో అటవీ ప్రాంత వాసులు భయాందోళనలకు గురవుతున్నారు.
ప్రస్తుత పరిస్థితులు – అధికారుల చర్యలు. పశువులపై వరుస దాడులు గత కొద్ది రోజులుగా అడవికి ఆనుకుని ఉన్న గ్రామాల్లో పశువులపై పులి దాడులు చేసి చంపివేస్తుండటంతో, అది నరమాంస భక్షకిగా మారుతుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.
బోన్ ఏర్పాటు: అటవీ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, పులిని బంధించేందుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతాల్లో అత్యాధునిక బోన్లను ఏర్పాటు చేశారు.
సీసీ కెమెరాలు, ట్రాకర్ల సాయంతో పులి కదలికలను అటవీ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది.
అటవీ శాఖ హెచ్చరికలు – ప్రజలకు సూచనలు.
అటవీ శాఖ అధికారులు గ్రామాల్లో డప్పు చాటింపు వేయించి ప్రజలకు ఈ క్రింది సూచనలు జారీ చేశారు. పశువుల కాపరులు, కూలీలు ఎట్టి పరిస్థితుల్లోనూ అటవీ సరిహద్దుల్లోకి వెళ్లరాదు. రాత్రి వేళల్లో మరియు తెల్లవారుజామున గ్రామ పొలిమేరల్లో ఒంటరిగా తిరగడం ప్రమాదకరం. వెలుతురు ఉండేలా చూసుకోండి రాత్రి సమయాల్లో పశువుల పాకల వద్ద మంటలు వేయడం లేదా బల్బులు వెలిగించడం ద్వారా వన్యప్రాణుల దాడులను నివారించవచ్చు.
సమాచార వ్యవస్థ: పులి అడుగుజాడలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే స్థానిక అధికారులకు సమాచారం అందించాలి. ప్రభుత్వం మరియు అటవీ శాఖ పులిని పట్టుకుని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు కృషి చేస్తోంది. ప్రజలు సంయమనం పాటిస్తూ, అధికారులకు సహకరించాలని కోరుతున్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుధం

**- ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి**

**చేగొండపల్లిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**

**సీనియర్ ఓటరుకు ఘన సన్మానం**

**ప్రలోభాలకు లొంగకుండా, ఆలోచించి వేసే ఓటే దేశాన్ని సరైన మార్గంలో నడిపిస్తుంది.**




**జనవరి 25. (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటును వినియోగించుకోవాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పిలుపునిచ్చారు. ఆదివారం పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ ( ఎన్ వి డి ) వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.?కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొవ్వాసు జగదీశ్వరి గారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.?18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు.
సీనియర్ ఓటరుకు గౌరవం: దశాబ్దాలుగా ఓటు హక్కును వినియోగించుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న గ్రామానికి చెందిన సీనియర్ ఓటరు కమ్మర మల్లమ్మను జగదీశ్వరి గారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇది కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.? ఓటును ఎవరికీ అమ్ముకోకుండా, ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా వేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.?ఈ కార్యక్రమంలో విఆర్వో రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వీఆర్ఏలు, స్కూల్ ప్రెసిడెంట్, కూటమి నాయకులు మరియు బూత్ లెవల్ అధికారులు ( బి ఎల్ ఓ లు) పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతుపై ఎలుగుబంటి దాడి.

**భయాందోళనలో కర్తనపర్తి గ్రామస్థులు.**



**కంబదూరు జనవరి 25,(ప్రజా జ్యోతి). న్యూస్ రిపోర్టర్ ఖాన్,** : కంబదూరు మండలం లోని కర్తనపర్తి గ్రామానికి చెందిన రైతు హనుమంతరాయుడు పొలంలో పని చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఎలుగుబంటి దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. దాడిలో తీవ్రంగా గాయపడిన రైతును గ్రామస్థులు వెంటనే చికిత్స నిమిత్తం అనంతపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో. ప్రస్తుతం ఆయనకు మెరుగైన వైద్యం అందుతున్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు జాగ్రత్త వహించాలని. అటవీ ప్రాంతాలకు సమీపంలోని వ్యవసాయ భూముల్లో ఎలుగుబంట్లు సంచారం పెరిగిపోవడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని,గస్తీ పెంచి రైతులకు భద్రత కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారికి రాష్ట్ర స్థాయి గుర్తింపు.



**పోడూరు జనవరి 25 ప్రజాజ్యోతి న్యూస్ :** జాతీయ అందత్వ మరియు దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగాపశ్చిమ గోదావరి జిల్లా అందత్వ నివారణ సంస్థకు ఉత్తమ పనితీరుకు గుర్తింపుగా, అత్యుత్తమ వైద్య కృషి అందించిన మంచిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కంటి వైద్య అధికారి శ్రీ డి. సత్యనారాయణ ను డెబ్బై ఏడవ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఎంపిక చేసినట్లు జిల్లా వైద్యాధికారిణి డా. జి. గీతబాయ్ వెల్లడించారు. జిల్లాలో అందత్వ నివారణ, కంటి పరీక్షల నిర్వహణ, కంటి చికిత్సల ప్రోత్సాహం, ప్రజల్లో దృష్టి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో శ్రీ డి. సత్యనారాయణ చూపిన నిబద్ధత, కృషిని గుర్తించి ఈ గౌరవానికి ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారిణి డా. జి. గీతబాయ్?తో పాటు మంచిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. కిరణ్, ఇతర వైద్యులు, సిబ్బంది శ్రీ డి. సత్యనారాయణకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పోడూరు గ్రామానికి చెందిన డి. సత్యనారాయణ గతంలో భీమవరం, గొల్లవానితిప్ప, ఆచంట వేమవరం తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు విశేషమైన కంటి వైద్య సహాయం అందించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరువగా ఉంటూ అందత్వ నివారణ లక్ష్యంగా ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని వైద్య వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గుర్తింపు పశ్చిమ గోదావరి జిల్లా వైద్య రంగానికి గర్వకారణమని, భవిష్యత్తులో మరింత నిబద్ధతతో ప్రజారోగ్య సేవలు అందించేందుకు ఇది ప్రేరణగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# హత్యాయత్నం కేసుల్లో నిందితుల అరెస్ట్

## పోలీస్ మార్క్ కౌన్సెలింగ్, మార్చ్ ఫాస్ట్



**గుంటూరు జనవరి 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని స్వర్ణభారతి నగర్, ఐడ్వా నగర్ ప్రాంతాల్లో జరిగిన రెండు హత్యాయత్నం ఘటనలకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేసి, పోలీస్ మార్క్ కౌన్సెలింగ్ నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ తెలిపారు. ఈ నెల 17న ఐడ్వా నగర్ 4వ లైన్?లో ఫిర్యాదుదారి ఇంటిపై కర్రలు, ఇనుప రాడ్లు, రాళ్లతో దాడి చేసి ఫిర్యాదుదారు, అతని కుమారులు, బంధువులకు గాయాలు కలిగించిన ఘటనలో 12 మందిని నిందితులుగా గుర్తించగా, వీరిలో 10 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మిగిలిన ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. అదేవిధంగా అదే రోజున స్వర్ణభారతి నగర్ 21వ లైన్?లో పాత కక్షల నేపథ్యంలో ఫిర్యాదుదారిపై మరియు అతని స్నేహితులపై దాడి చేసి గాయాలు కలిగించిన ఘటనలో 8 మందిని అరెస్ట్ చేయగా, మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ రెండు ఘటనల్లో అరెస్ట్ చేసిన నిందితులకు పోలీస్ మార్క్ కౌన్సెలింగ్ నిర్వహించిన అనంతరం, ఈ నెల 24న స్వర్ణభారతి నగర్ మెయిన్ రోడ్డుపై మార్చ్ ఫాస్ట్ నిర్వహించి ప్రజల్లో చట్టంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. సౌత్ డీఎస్పీ భానోదయ, మాట్లాడుతూ కూడా, ప్రజలు శాంతియుతంగా ఉండాలని, నేరప్రవృత్తులకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు గుంటూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నల్లపాడు సిఐ వంశీధర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం 27 నక్షత్రాలు శాంతి హోమం

## ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ

## ఆలయ ధర్మకర్త తలారిరామ్ చరణ్ తేజ



**గుంతకల్లు జనవరి 25 (ప్రజా జ్యోతి):** కసాపురం గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో రథసప్తమి సంద ర్భంగా దేవస్థానం నందు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారికి విశేషంగా పూజ కార్యక్ర మాలు నిర్వహించారు. అనంతరం 27 నక్షత్రాలకు విశేషంగా అభిషేకం ప్రత్యేక పూజలు హోమాలు నక్షత్ర శాంతులు నివారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉభయదారులు సెకండ్ మేజిస్ట్రీ కోర్టు తాడిపత్రి కశెట్టి వెంకట సుబ్బరాయుడు, ఉమా కళ, కశెట్టి ప్రవలిక/కశెట్టి శ్రీకాంత్ అనంతపురం వాస్తవ్యులు నక్షత్ర శాంతులు చేయించుకున్నారు. ఆలయ అర్చకులు చెన్నకేశవ స్వామి, రాకేష్ స్వామి విశేషంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రాకేష్ స్వామి,చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ మనకి ప్రతి శుభకార్యానికి కావలసి నది జన్మ నక్షత్రం లేదా నామ నక్షత్రం జన్మ నక్షత్రాలు ఎలా ఉంటాయి? వాటి రూప నామా లు వాటి ఆకారం ఎలా ఉంటుందనేది ఇప్పటివరకు ఎక్కడ చూసి ఉండరు చాలా అరుదుగా మాత్రమే 27 నక్షత్ర ములు మరియు సూర్యచంద్రు లు,బంగారు బల్లి, వెండి బల్లి ఉండటం ఈ దేవాలయం యొక్క ప్రత్యేకత అయితే 27 నక్షత్రాలతో జేష్ఠ మూల నక్షత్ర దోషాలు కనుక మన దేవాల యంలో విశేషంగా నక్షత్ర శాంతులు జరుగును అని తెలిపారు. ఆలయ ధర్మకర్త తలారితేజ మాట్లాడుతూ ఈ నక్షత్ర శాంతులు హోమం చేయించుకోవడం. వారి పూర్వజన్మ సుకృతం వారికి విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయని తెలిపారు. మనకు స్టాక్ కావాలంటే నక్షత్రాలకు అధిపతి శ్రీలక్ష్మీనారాయణ స్వామిని పూజిస్తే విశేషమైన ఫలితం లభిస్తుందని, ఈ నక్షత్ర శాంతులు హోమంలో పాల్గొన డం వల్ల ప్రతి ఒక్కరికి లక్ష్మీనారాయణ స్వామివారి అనుగ్రహం తప్పకుండా లభి స్తుందని తెలియజేశారు. శ్రీ లక్ష్మీ నారాయణస్వామి నిత్యాన్న ప్రసాద వితరణ ప్రతినిత్యం భక్తాదులు వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరిస్తుంటా రు ప్రతి ఒక్కరూ భాగస్వాము లు కావాలని తెలిపారు. అన్న దానం చేయడం వల్ల కోటి యజ్ఞలు చేసిన ఫలితాన్ని లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో ఉల్లాసంగా వెటరన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్

**తాండూర్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్( ఝఅఎబతీ ) మండలంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు వినూత్న ఆలోచనతో పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని మాదారం పోలీస్ స్టేషన్ మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. దాదాపుగా 20ఏళ్ల క్రితం వరకు క్రికెట్ ఆడిన మండలంలోని క్రీడాకారులందరూ కలిసి వెటరన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పేరుతో పోటీలు నిర్వహించారు. 40 ఏళ్లు దాటిన ఆటగాళ్లు సుమారు 60 మంది 4 జట్లుగా వీడిపోయి పోటీ పడ్డారు. సోమవారం ఫైనల్ పోరు నిర్వహించనున్నారు. లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ఈ పోటీలను ప్రత్యక్ష ప్రసారం కూడా చేస్తున్నారు. మండలంలోని పలువురు సీనియర్ క్రికెట్ అభిమానుల ఆలోచనతో పూర్వ క్రికెట్ ఆటగాళ్లను కలిపేలా టోర్నమెంట్‌ను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో ఉంటున్న అప్పటి ఆటగాళ్లు వచ్చి పోటీల్లో ఉల్లాసంగా పాల్గొన్నారు .

# విహార యాత్రలో 'విశ్వభారతి' విద్యార్థులు.. చారిత్రక కర్ణాటక, తమిళనాడు సందర్శన

**జ్యోతినగర్ :** చారిత్రక గుర్తింపు కలిగిన ప్రదేశాల సందర్శనతో విద్యార్థులకు విజ్ఞానం, నైపుణ్యతను పెంపొందించవచ్చని విశ్వభారతి విద్యాసంస్థల యాజమాన్యం ఎన్టీపీసీలోని విశ్వభారతి స్కూల్ విద్యార్థులను సౌత్ ఇండియాలో చారత్రక ప్రదేశాలు కర్ణాటక, తమిళనాడు స్టడీ విహారయాత్రకు తీసుకువెళ్లారు.

# మాజీ శాసన సభ్యులువై.వెంకటరామిరెడ్డి కికృతజ్ఞతలు తెలిపిన వైయస్సార్ టియు జిల్లా కార్యదర్శి డ్యామ్ వలి.





**గుంతకల్లు జనవరి 25 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో వైవీర్ కార్యాలయంలోఅనంతపురం జిల్లా వైయస్సార్ టి యు జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి డ్యామ్ వలి ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామి రెడ్డి ని మరియు జిల్లా ఉపాధ్యక్షురా లు వై.నైరుతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు వై. వెంకటరామి రెడ్డి కి, నైరుతి రెడ్డి కి శాలువా కప్పి,పచ్చని చెట్టు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డ్యామ్ వలి భావోద్వేగపూర్వకంగా స్పందిస్తూ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా తమ కుటుంబం సంప్రదాయంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిందని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏర్పా టు అయిన నాటి నుంచి ప్రజా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ శాసన సభ్యులు వై. వెంకటరామి రెడ్డి వెంటే నడు స్తూ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ వస్తున్నామని తెలిపారు. తనపై నమ్మకంతో వైయస్సార్ టి యు జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానం, పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కి,మరియు గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త,మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామి రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి కి,యువ నేత సిబి. మంజునాథ్ రెడ్డి కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ బాధ్యత ను ప్రజలకు ఉపయోగపడే విధంగా,పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. అదే విధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గుంతకల్లు నియోజకవర్గంలో వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలతో కలిసి అహర్ని శలు శ్రమిస్తామని,పార్టీ విజయానికి కట్టుబడి పనిచేస్తా మని దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎండిఆర్ ఖలీల్ , మైనార్టీ విభాగం నియోజకవర్గం అధ్యక్షులు జెసిబి చంద్,పట్టణ అధ్యక్షుడు ఎంఎం రెహమాన్, నూర్ నిజామి, యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్ బాసీత్,13వ వార్డ్ ఇంచార్జ్ మొహమ్మద్ హుస్సేన్, మహమ్మద్,యూత్ వింగ్ పట్టణ కార్యదర్శి రాఖీ తదితరులు పాల్గొని అభినంద నలు తెలిప్యారు.

# దిగుబడిన కష్టాలు

**జిల్లాలో మిర్చి తోటలపై 'నల్లి' తెగులు**

**దిగుబడులపై తీవ్ర ప్రభావం**

**నష్టాల ఊబిలో రైతన్నలు**

**క్వింటా రూ.21 వేలు దాటినా దిగాలే**

**ఏటా తగ్గుతున్న సాగు విస్తీర్ణం**



**ఎటపాక:** ఎర్ర బంగారమైన మిర్చికి 'ధర'హారం వచ్చింది.. అంచనాలకు మించి రేటు పెరిగింది.. ప్రస్తుతం ఈ సాగులో నల్లి తెగులు దిగుబడులపై ప్రభావం చూపుతోంది.. ఫలితంగా ధర బాగున్నా రైతులకు కష్టమే మిగులుతోంది.. ఐదేళ్ల నుంచి అనేక ఒడుదొడుకులు ఎదుర్కొంటూ మిర్చి తోటలు సాగు చేస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. ఎంతో ఆశతో సాగు చేస్తున్న వాణిజ్య పంట మిర్చి ఈ ఏడాదీ కంటనీరు పెట్టించింది. జిల్లాలో ప్రధానంగా చింతూరు, వీఆర్‌పురం, కూనవరం, ఎటపాక మండలాలు, పోలవరం ముంపు భూములతో సహా సుమారు 6 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు చేస్తున్నారు. అయితే ఉద్యాన శాఖ లెక్కల ప్రకారం 2,300 ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నట్లు గుర్తించారు. ఐదేళ్ల కిందట సుమారు 10 వేల ఎకరాల్లో సాగు చేసేవారు. రాను రాను సగం వరకూ విస్తీర్ణం తగ్గిపోయింది. నల్లి ప్రభావంతో ఈ ఏడాది కూడా మిర్చి సాగులో దిగుబడులు తగ్గుతున్నాయి. ఎకరా మిర్చి సాగుకు సుమారు రూ.1.20 లక్షల వరకూ పెట్టుబడి పెట్టారు. అయితే ప్రస్తుతం ఎర్ర, నల్ల నల్లి తెగుళ్లు మిర్చి తోటలను ఆశించాయి. వీటి ప్రభావం నుంచి పంటను కాపాడుకునేందుకు ఎన్ని పురుగు మందులు పిచికారీ చేసినా ఫలితం లేదని రైతులు అంటున్నారు. ఈ తెగులు కారణంగా మిర్చి పూత, పిందె, ఆకుల్లోని రసాన్ని పీల్చివేయడంతో తోటలు నల్లగా మాడిపోతున్నాయి. ఈ ఏడాది సుమారు నెల రోజులు ఆలస్యంగా నల్లి ప్రభావం కనపడడంతో ముందుగా వచ్చిన పంటే కొందరు రైతులకు చేతికి అందింది. ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ఈ తెగులు కారణంగా కేవలం పది క్వింటాళ్ల లోపు మాత్రమే దిగుబడి వస్తుందని రైతులు అంటున్నారు. గోదావరికి జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో వరదల ఉధృతి అధికంగా ఉండడంతో మిర్చి సాగు ఆలస్యమైంది.

**సాగు విస్తీర్ణం తగ్గింది**

ఎర్ర, నల్ల నల్లి తెగులు ప్రభావంతో మిర్చి దిగుబడులు తగ్గిపోతున్నాయి. దీనివల్ల ఏడాది సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. కొంత ఆలస్యంగా వేసిన మిర్చి తోటలను ఈ ఏడాది నల్లి ఆశించింది. దీని ప్రభావం మళ్లీ దిగుబడులపై పడింది. పురుగు మందులు, ఎరువులు అధికంగా వాడటం, పంట మార్పిడి చేయకపోవడంతోనే ఈ నల్లి తీవ్రత పెరుగుతోంది.

**ఖిప్రతి ఏటా నష్టాలే..**

సాగు చేసిన ఎకరం మిర్చి తోట ఈ ఏడాది కూడా నల్లి ప్రభావంతో దెబ్బతింది. దిగుబడి బాగుంటే, ఈ ఏడాదైనా అప్పుల నుంచి బయటపడే వాడిని. ధర చూసి ఆనంద పడాలో, దిగుబడి లేదని బాధపడాలో అర్థం కావడం లేదు. ప్రతి ఏటా నష్టాలు తప్పడం లేదు.

**ఎన్ని మందులు వాడినా..**

ఎర్ర, నల్ల నల్లి నివారణకు ఎన్ని పురుగు మందులు పిచికారీ చేసినా ఫలితం కనపడడం లేదు. గోదావరి వరదల ముంపు భూముల్లో సాగు చేసిన మిర్చి తోటల్లో అధికంగా ఈ నల్లి ప్రభావం ఉంటుంది. ఈ ఏడాది దిగుబడులు అంతంత మాత్రమే.

**ఎక్కడెక్కడ.. ఎంతెంత**

చింతూరు మండలం ఏజీకోడేరు, ముకునూరు, కల్లేరు, చూటూరు, కూటూరు, ఈడిపల్లి, ఎటపాక మండలం నందిగామ, మురుమూరు, గౌరిదేవిపేట, గన్నవరం, నెల్లిపాక, తోటపల్లి, పిచుకలపాడు, రాయనపేట, గన్నవరం పరిసరాల్లో మిర్చి సాగు అధికంగా ఉంది. వీఆర్ పురం, కూనవరం మండలాల్లో సాగు తక్కువగా చేస్తున్నారు. ఎటపాక మండలంలోనే అధికంగా 60 శాతం సాగు చేసిన్నట్లు అధికారులు చెబుతున్నారు. నల్లి తెగులు ప్రభావంతో మిర్చి సాగు విస్తీర్ణం ప్రతి ఏడాది తగ్గిపోతుంది. దిగుబడులు తగ్గడంతో పంటలు వేయడానికి రైతులు వెనకాడుతున్నారు.

**ధరలు పెరిగినా..**

ఈ ఏడాది బహిరంగ మార్కెట్‌లో క్వింటా మిర్చి రూ.21 వేలపైనే పలుకుతుంది. లావు రకం మిర్చి క్వింటా రూ.27 వేలపైనే ఉంది. ఐదేళ్ల కిందట రూ.10 వేల వరకూ మాత్రమే ధర వచ్చేది. అయితే వరుసగా నష్టాలు వస్తుండటంతో రైతులు సాగు విస్తీర్ణం తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారు. ప్రస్తుతం మిర్చి సాగు చేస్తున్న రైతులు ఆశించిన స్థాయిలో దిగుబడులు వస్తే ఈ ఏడాదైనా అప్పులు తీరుతాయని భావించారు. కానీ ఆలస్యంగా సాగు ప్రారంభించిన రైతులకు ఈ ఏడాది కాలం కలిసి రావడం లేదు. నల్లి ప్రభావంతో దిగుబడులు తగ్గి పెట్టుబడులకు చేసిన అప్పులు కూడా తీరవని ఆందోళన చెందుతున్నారు.

# యాసంగికి 'నంది' ద్వారా నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటి ఎత్తిపోతలు షురూ

**ఒకే పైపు ద్వారా 247 క్యూసెక్కుల చొప్పున పంపింగ్**

**28 నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మొదలుకానున్న ఎత్తిపోతలు**

**మార్చి చివరి వరకు పంటలకు సాగునీరు**




**ధర్మారం :** కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుబంధంగా ఉన్న పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వాయర్ నుంచి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు అనుబంధంగా ఉన్న ఎగువ ప్రాంతాల్లో సాగు చేసిన యాసంగి పంటలకు సాగునీటిని అందించే ప్రక్రియ మొదలైంది. ఈ క్రమంలో నారాయణపూర్ రిజర్వాయర్ ఎగువ ప్రాంతంలో సాగు చేసిన యాసంగి పంటలకు సాగునీటిని సరఫరా చేయాలని నీటిపారుదల శాఖ అధికారులు నిర్ణయించారు. అయితే నారాయణపూర్ రిజర్వాయర్ కు ఎల్లంపల్లి ప్రాజెక్టు కు అనుబంధంగా ఉన్న వేంనూరు ఎల్లంపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి నంది రిజర్వాయర్ లోకి నీటిని నంది రిజర్వాయర్ కు పంపింగ్ చేసి ఇక్కడి నుంచి నారాయణపూర్ రిజర్వాయర్‌కు పైప్ లైన్ ద్వారా ఎత్తి పోయాల్సి ఉండేది. కానీ మొదట నంది రిజర్వాయర్ నుంచి నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని తరలించాలని అధికారులు నిశ్చయించారు. అయితే ఈనెల 8, 9,10 తేదీలలో వరద కాలువ కింద సాగు చేసిన పంటల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని నంది రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నంది రిజర్వాయర్ లో ప్రస్తుత నీటిమట్టం 228.65 మీటర్ల వరకు నీరు నిల్వ ఉండడంతో నారాయణపూర్ రిజర్వాయర్ ఎగువ ప్రాంతంలో సాగు చేసిన యాసంగి పంటలకు సాగునీటిని సరఫరా చేయాలని నీటిపారుదల నిర్ణయించారు. దీంతో ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం 12.20 గంటల నుంచి నంది రిజర్వాయర్ కు అనుబంధంగా ఉన్న ఎల్లంపల్లి పంప్ హౌస్ లో ఒక మోటర్ ను అధికారులు ఆన్ చేశారు. దీంతో కుడి వైపు పైపులైన్ ద్వారా 247 క్యూసెక్కుల చొప్పున నీరు నంది రిజర్వాయర్ నుంచి నారాయణపూర్ రిజర్వాయర్ కు పంపింగ్ చేస్తున్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి ఎగువ ప్రాంతంలో ఉన్న కొడిమ్యాల, పోతారం, రుద్రంగి మండలాలకు సాగునీటి సరఫరా కానుంది. కాగా ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా ఈనెల 28 నుంచి ఎల్లంపల్లి పైప్ లైన్ ద్వారా నంది రిజర్వాయర్ లోకి పంపింగ్ చేసే ప్రక్రియను చేపట్టి యాసంగి పంటలు ముగిసేదాకా మార్చి నెలాఖరు వరకు నీటిని తరలిస్తామని ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## ‘శంబాల’తోనే మంచి గుర్తింపు వచ్చిందంటున్న శివకార్తీక్

ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా యాక్టర్‌గా సిల్వర్ స్క్రీన్‌పై కనిపించాలంటే చాలా కష్టాలు పడాలి. ఎన్ని కష్టాలు పడ్డా ఒక్కోసారి అవకాశం దొరుకుతుందనే భరోసా కూడా ఉండదు. సినీ ఇండస్ట్రీలో అవకాశాలు రావడం, వచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవడం అంత సులభమైన విషయమేం కాదు. ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్తూ వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ నటుడిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న వ్యక్తుల్లో ఒకడు శివ కార్తీక్. ఈ నటుడు కెరీర్‌లో చాలా సినిమాలు చేసినప్పటికీ ఆదిసాయికుమార్‌తో కలిసి నంటించిన శంబాల తనకు మంచి గుర్తింపునిచ్చిందని అంటున్నాడు.



## కొత్త సినిమా ప్రకటించిన నితిన్.. దర్శకుడు ఎవరంటే?



కొంతకాలంగా ట్రాక్ తప్పిన హీరో నితిన్ కొత్త సినిమా ప్రకటించాడు. దర్శకుడు విఐ ఆనంద్‌తో సినిమా చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇది నితిన్ కెరీర్‌లో 36వ సినిమాగా రాబోతోంది. ఈ మేరకు ఓ ఫోటో షేర్ చేశాడు. నో బాడీ నో రూల్స్.. వాస్తవ నిబంధనలు ఇప్పుడే మారిపోయాయి. నా సోదరులు దర్శకుడు ఆనంద్, నిర్మాత శ్రీనివాస్‌గారితో ప్రయాణం చేయడానికి ఆతృతగా ఎదురుచూస్తున్నాను అని రాసుకొచ్చాడు.

ఎల్లమ్మ చేజారె..

పోస్టర్‌లో నితిన్ సిగరెట్ తాగుతున్నట్లుగా చూపించారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ మూవీ నిర్మించనున్నాడు. నిజానికి నితిన్ బలగం వేణుతో ఎల్లమ్మ సినిమా చేయాల్సింది. కానీ, ఆ ప్రాజెక్టు అతడి నుంచి చేజారి దేవిశ్రీప్రసాద్‌ను వరించింది. ఏదేమైనా ఆనంద్ డైరెక్షన్‌లో నితిన్ హిట్టు కొడతాడేమో చూడాలి! వీఐ ఆనంద్.. హృదయం ఎక్కడున్నాది, టైగర్, ఎక్కడికి పోతావు చిన్నవాడ, ఒక్క క్షణం, డిస్కోరాజా, ఊరు పేర భైరవకోన వంటి సినిమాలు తెరకెక్కించాడు.



## వైట్ డ్రెస్‌లో క్యూట్ లుక్స్.. అందాలతో గత్తర లేపుతున్న రకుల్..

అందాల చిన్నది రకుల్ పెళ్లి తర్వాత గ్లామర్ డోస్ మరింత పెంచింది. సినిమాల పరంగా దూకుడుగా లేకపోయినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ తన అంద చందాలతో అభిమానుల మనసు దోచుకుంటుంది. తాజాగా ఈ బ్యూటీ వైట్ డ్రెస్‌లో క్యూట్ లుక్స్‌తో ప్రతి ఒక్కరి మనసు దోచేస్తుంది. ఇక ఈ బ్యూటీకి ఈ మూవీ తర్వాత విపరీతమైన పాపులారిటీ రావడంతో వరసగా టాలీవుడ్ స్టార్ హీరోల సరసన అవకాశాలు అందుకొని, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటింది. తెలుగులో చాలా మంది స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో తెలుగు అభిమానుల మనసు దోచుకొని, తన కంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. ప్రతి ఒక్కరినీ తన గ్లామర్‌తో కట్టి పడేసింది. కానీ అనుకోకుండా తెలుగు ఇండస్ట్రీకి దూరమైంది అనే చెప్పాలి ఈ బ్యూటీ. కెరీర్ మంచి స్టేజ్‌లో ఉండగానే బాలీవుడ్ చక్కేసింది ఈ బ్యూటీ. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గాయి. అక్కడ కొన్ని రోజుల పాటు వరసగా సినిమాలు చేసి మంచి గుర్తింపు సంపాదించుకుంది ఈ చిన్నది. తర్వాత బాలీవుడ్ నిర్మాతను ప్రేమించి, గోవాలో ఘనంగా వివాహం చేసుకుంది. ఇక ఈ ముద్దుగుమ్మకు వివాహం తర్వాత ఎక్కువగా అవకాశాలు రాకపోవడంతో, బిజినెస్‌లపై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ చిన్న దానికి బ్యాడ్ టైం నడుస్తోంది. వరస సినిమాలతో హిట్స్ ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం చేతిలో అవకాశాలు లేకపోయాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా వైట్ కలర్ డ్రెస్‌లో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఇవ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి.

## మాస్ రాజా ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ రిపబ్లిక్ డే రోజున ఆర్77 సర్ ప్రైజ్!




మాస్ మహారాజా రవితేజ, క్లాస్ సినిమాల దర్శకుడు శివ నిర్వాణ క్రేజీ కాంబినేషన్‌లో సరికొత్త చిత్రం పట్టాలెక్కడానికి సిద్ధమైంది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ డ్రామాకు ఆర్77 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు మేకర్స్. రిపబ్లిక్ డే కానుకగా సోమవారం ఉదయం 10 గంటలకు ఈ సినిమా అధికారిక టైటిల్ మరియు ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ ఘనంగా విడుదల చేయనుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి ‘ఇరుముడి’ అనే టైటిల్‌ను ఖరారు చేసే ఆలోచనలో ఉన్నట్లు టాలీవుడ్ సమాచారం. సాధారణంగా శివ నిర్వాణ సినిమాల్లో ఉండే సున్నితమైన ప్రేమకథల కంటే భిన్నంగా, ఇది ఒక పవర్‌ఫుల్ యాక్షన్ రివెంజ్ డ్రామాగా తెరకెక్కుతోంది. తన కూతురిని కాపాడుకోవడం కోసం ఒక తండ్రి చేసే పోరాటం, అతని విముక్తి ప్రయాణం చుట్టూ ఈ కథ నడవనుంది. ఇందులో రవితేజ సరసన హీరోయిన్‌గా ప్రియా భవాని శంకర్ నటిస్తుండగా, తమిళ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ స్వరాలు సమకూరుస్తున్నారు. ‘నిన్ను కోరి’, ‘మజిలీ’ వంటి విజయాల తర్వాత ‘ఖుషి’తో మిశ్రమ ఫలితాన్ని అందుకున్న శివ నిర్వాణ, ఈ సినిమాతో ఎలాగైనా భారీ హిట్ కొట్టాలనే పట్టుదలతో ఉన్నారు. సంక్రాంతికి ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ సినిమాతో సందడి చేసిన రవితేజ, ఇప్పుడు ఈ సరికొత్త మాస్ అండ్ ఎమోషనల్ సబ్జెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.





## పద్మ పురస్కారాలు.. నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కు పద్మశ్రీ

కేంద్రప్రభుత్వం పద్మ పురస్కారాలను ప్రకటించింది. కేంద్రం ఐదుగురిని పద్మవిభూషణ్, 13 మందిని పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీకి ఎంపిక చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి 11 మందికి పద్మ పురస్కారాలున్నాయి. ఏపీకి చెందిన నలుగురు, తెలంగాణకు చెందిన ఏడుగురిని కేంద్రం పద్మ పురస్కారాలకు ఎంపిక చేసింది. సినీ రంగం నుంచి నటకిరీటీ రాజేంద్రప్రసాద్, మమ్ముట్టి, దివంగత బాలీవుడ్ యాక్టర్ ధర్మేంద్ర, మురళీమోహన్ పద్మ పురస్కారాలకు ఎంపికైన వారిలో ఉన్నారు.

కళా విభాగంలో పద్మపురస్కారాలు ఇలా..

నటకిరీటి రాజేంద్రప్రసాద్‌కు (ఏపీ) -పద్మశ్రీ దీపికారెడ్డి (తెలంగాణ)- పద్మశ్రీ (కళారంగం)

మాగంటి మురళీమోహన్ (ఏపీ)-పద్మశ్రీ మలయాళ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్

దివంగత బాలీవుడ్ యాక్టర్ ధర్మేంద్ర -పద్మ విభూషణ్ తమిళ నటుడు ఆర్ మాధవన్- పద్మశ్రీ

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,